Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

తాను ఏం మాట్లాడాలో
తెలిసిన వాడు తెలివైన వాడు
తాను ఏం మాట్లాడకూడదో
తెలుసుకోగలిగినవాడు వివేకవంతుడు
-స్వామి వివేకానంద

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 231 | గురువారం 12 ఫిబ్రవరి 2026 | పేజీలు : 10 | వెల రూ.6.50
irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- ఆర్థిక మంత్రి నవ్వుతూ ఉంటారు.. మన డేటాతో ఏం చేశారని లోక్‌సభలో ప్రశ్న
- ఈ ఒప్పందంతో దేశ టెక్స్‌టైల్ పరిశ్రమ, రైతులు నాశనమవుతారని ఆరోపణ
- దేశ ప్రయోజనాలను అమెరికాకు అమ్మేశారంటూ సంచలన వ్యాఖ్యలు
- ఇంధన స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికాకు తాకట్టు పెట్టారని ధ్వజం



2లో

# గెలుపెవరిది..!

- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా మున్సి'పోల్స్'
- కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో ఉద్రిక్తత
- రణరంగంగా పోలింగ్ కేంద్రాలు దాడులకు దిగిన బీజేపీ కార్యకర్తలు...
- భారీగా పోలింగ్ నమోదు

హైదరాబాద్- సూర్య వాస్తవం

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. కరీంనగర్,

- మిగతా 2లో..




## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ
# గాడిన పడింది

- గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే

- మిగతా 2లో..

## మరో 15 ఏళ్లు మనం
# ఇలాగే బలంగా నిలబడాలి

- సీఎం చంద్రబాబు
- ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం
- కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి
- విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు



అమరావతి - సూర్య వాస్తవం

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి

- మిగతా 2లో..



### మున్సిపల్ ఎన్నికలు.. ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం..
# 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభలోకి వచ్చిన వైసీపీ సభ్యులు
- గవర్నర్ ప్రసంగానికి పదేపదే అడ్డుతగిలిన వైనం
- ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ పట్టుబట్టిన వైసీపీ




అమరావతి - సూర్య వాస్తవం

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్నారు. మరోపక్క, శాసనసభకు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి జగన్ చేరుకున్నారు.

- మిగతా 2లో..

### గ్రూప్-1 మూల్యాంకనంపై సిట్ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

2లో

## పాక్ యూ టర్న్ వెనుక...

- దేశ ప్రజల మనోభావాలను లెక్క చేయని కేంద్ర ప్రభుత్వం
- పహల్గావ్ తీవ్రవాదుల దాడిలో 26 మంది భారతీయులను పొట్టనపెట్టుకున్న వారితో క్రికెట్ ఆడడం ఏంటి
- ఇది ఆట కాదు జూదం అంటున్న దేశ ప్రజలు
- రోజు రోజుకి దేశ ప్రతిష్టను దిగజార్చుతున్న కేంద్ర ప్రభుత్వం

2లో

## గవర్నర్‌తో పచ్చి
# అబద్ధాలు చెప్పించారు



అమరావతి - సూర్య వాస్తవం

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని

- మిగతా 2లో..

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, దీని ద్వారా దేశాన్ని, 'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది" అని ఆయన గణాంకాలతో వివరించారు.

ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది" అని అన్నారు. అంతేకాకుండా, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. "ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు" అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, "పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి ని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

### రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ

# గాడిన పడింది

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025–26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+జీఎస్‌డీపీ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

### ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం..

# 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్

(మొదటిపేజీ తరువాయి)

'ప్రతిపక్ష హోదా ఇవ్వాలి' అనే ప్లకార్డులను, బ్యానర్లను పట్టుకుని వీరు అసెంబ్లీకి చేరుకున్నారు. వైసీపీ సభ్యులంతా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వచ్చారు. గేట్ నెంబర్ 4 నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వీరు సభలోకి వెళ్లారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో ఆయన ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినదించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే, 11 నిమిషాల వ్యవధిలోనే గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసి, సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. సభ నుంచి బయటకు వచ్చిన వెంటనే జగన్ తన కాన్వాయ్ లో తాడేపల్లిలోని నివాసానికి వెళ్లిపోయారు. దీంతో, సభలో జగన్ ఏదైనా మాట్లాడతారేమోనని ఎదురు చూసినవారంతా నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం సభలో గవర్నర్ ప్రసంగం కొనసాగుతోంది.

# గెలుపెవరిది..!

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకొని రణరంగంగా మారాయి. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభంకాగా.. సాయంత్రం 5 గంటల్లోపు క్యూలైన్‌లో నిల్చున్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ నిర్వహించగా భారీగానే పోలింగ్ శాతం నమోదైంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక ఉంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, 13 మున్సిపాలిటీల్లో జరిగిన పోలింగ్ మిశ్రమ అనుభవాలను మిగిల్చింది. అభ్యర్థుల అత్యుత్సాహం, పోలీసుల ఆంక్షలు, ఘర్షణల మధ్య ఎన్నికలు ముగిశాయి. కరీంనగర్, మెట్‌పల్లి, జగిత్యాల ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కరీంనగర్ 58వ డివిజన్‌లో దొంగ ఓట్లపై బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. పరిస్థితి చేయి దాటడంతో పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. మెట్‌పల్లి 11వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి కొమిరెడ్డి శేషగిరిని ప్రత్యర్థులు చుట్టుముట్టి, కుర్చీలోంచి లేస్తే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని బెదిరించారు. జగిత్యాలలో తన ఫోన్ లాక్కున్నారని బీజేపీ రెబల్ అభ్యర్థి పులి శ్రీధర్ కంటతడి పెట్టుకున్నారు.

వేములవాడలో పోలీసులు తనను పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని అధికార పార్టీ అభ్యర్థిని రామతీర్థపు కృష్ణవేణి రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. కరీంనగర్‌లోని 49వ డివిజన్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మశ్రీ భర్త శ్రీనివాస్ రెడ్డి సెల్‌ఫోన్‌ను బీజేపీ అభ్యర్థి, అతని అనుచరులు గుంజుకుని పగలగొట్టారు. విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బీజేపీ నాయకులను నిలదీశారు. పోలీసులు సైతం ఇరుపార్టీ శ్రేణులను సముదాయించారు. 'దండంపెట్టి చెబుతున్న.. వాడ ఆగమైతంది. ఈరోజు కుర్ర తిరుపతిని అరెస్టు చేసేందుకు పోలీసులు వచ్చారు. ఎమ్మెల్యే వచ్చి అడ్డుకున్నారు. అయ్యా.. కిసాన్‌నగర్ ప్రజల్లారా అర్థం చేసుకోండి. అయ్యలారా.. మీకు దండం పెడతా.. మీ కాళ్లు మొక్కుతా' అంటూ బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల అశోక్ పోలింగ్ కేంద్రం వద్ద నినదించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ వద్ద వీధికుక్కలు దాడికి దిగాయి. ఈ దాడిలో ఆరుగురు పోలింగ్ సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు ఆ కుక్కలను తరిమికొట్టారు. వారిని చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కరీంన గర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో 58వ డివిజన్ బీఆర్ఎస్ నేతలు దొంగ ఓట్లు వేయిస్తున్నారని బీజేపీ నాయకులు వెళ్లి ఆందోళన చేశారు.

**'కవర్' డ్రైవ్ అదిరింది!**

ఈ ఎన్నికల్లో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి డబ్బును నీళ్లలా ఖర్చు చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో ఓటు విలువ ఆకాశాన్ని తాకింది. కరీంనగర్ 2వ డివిజన్‌లో ఒకే ఓటుకు రూ. 6 వేలతో కూడిన కవర్లు పంపిణీ చేయడం గమనార్హం. ఒకే ఇంట్లో నలుగురు ఉంటే రూ. 24 వేలు అందడంతో ఓటర్లే విస్తుపోయారు. ఒక్కో వార్డులో రూ. 10 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు నగదు పంపిణీ జరిగినట్టు అంచనా. హుజూరాబాద్‌లో కొందరు ఓటర్లు అభ్యర్థులకు ఫోన్ చేసి మరి "మాకు డబ్బులు ఎందుకు ఇవ్వలేదు?" అని నిలదీయడం ఎన్నికల తీరుతెన్నులకు అద్దం పడుతోంది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో ఓ స్వతంత్ర్య అభ్యర్థి ఓటర్లకు బంగారు నాణేలు పంపిణీ చేశారు. అయితే తీరా వాటిని పరీక్షించగా అవి నకిలీ బంగారం అని తేలడంతో ఓటర్లు అవాక్కయ్యారు. బంగారమని ఆశచూపి తమను మోసం చేస్తారా అంటూ ఓటర్లు సదరు అభ్యర్థిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై అధికారులు విచారణ చేపట్టారు.

**నిబంధనలు గాలికి..సోషల్ మీడియాలో వైరల్**

ఎన్నికల గోప్యతను తుంగలో తొక్కుతూ హుజూరాబాద్ 2వ వార్డులో ఒక ఓటరు తాను వేసిన ఓటును ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టడం కలకలం రేపింది. అటు వేములవాడలో బీఆర్ఎస్ అభ్యర్థి పోలింగ్ స్లిప్పులపై పార్టీ స్టాంపులు వేసి ప్రచారం చేయడంపై కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**నిజామాబాద్‌లో ఓటేసేందుకు ఆసక్తి చూపని ఓటర్లు**

మున్సిపల్ ఎన్నికల్లో ముందు నుంచి భావించినట్టే నిజామాబాద్ అర్బన్ కేంద్రాల్లోని మున్సిపాల్టీల్లో ఓటర్లు ఓటేసేందుకు అంతగా ఆసక్తి చూపలేదు. దాంతో పోలింగ్ శాతం తగ్గింది. చెదురుమదురు ఘటనలు మినహా.. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అత్యధికంగా ఎల్లారెడ్డిలో 79.77 శాతం, బిచ్కుందలో 78.49 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 59.12 శాతం పోలింగ్ నమోదైంది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గూపన్‌పల్లి కమాన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.

### మరో 15 ఏళ్లు మనం

# ఇలాగే బలంగా నిలబడాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్**

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# గ్రూప్-1 మూల్యాంకనంపై సిట్

### - రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**అమరావతి – సూర్య వాస్తవం**

ఎపిపిఎస్‌సి గ్రూప్–1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అదనపు డిజి స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ పని చేయాలంది. ఎంపికైన, ఎంపిక కాని అభ్యర్థుల జవాబు పత్రాలు, ఒఎంఆర్ షీట్లు, బార్ కోడ్లను సమగ్రంగా పరిశీలించాలని, ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో ట్యాంపరింగ్ అంశాలను పరిశీలించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్న అభ్యర్థులను తాత్కాలికంగా నాన్–ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాలని పేర్కొంది. దర్యాప్తు నివేదికను తదుపరి విచారణ జరిగే మార్చి 16లోపు సమర్పించాలని ఆదేశించింది.

### గవర్నర్‌తో పచ్చి

# అబద్ధాలు చెప్పించారు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

# వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

### - మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన
### - చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం
### - వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన
### - హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

**అమరావతి – సూర్య వాస్తవం**

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు. అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# వేటు కోసం కొలికపూడి నిరీక్షణ



విజయవాడ - సూర్య వాస్తవం

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటి స్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తు న్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్ట్‌లు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది.కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకా కుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పిం చారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి. కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడం తో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు.

**వేటు కోసం** : కొలికపూడి వ్యవహారం కేవలం ప్రజా సమస్యలకే పరిమితం కాలేదు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై ఆయన చేసిన ఆరోపణలు పార్టీలో భూకంపం సృష్టించాయి. టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత ఇచ్చానని ఆయన అనడం టీడీపీ క్రమశిక్షణను ప్రశ్నించేలా ఉంది. దీనికి ప్రతిగా ఎంపీ చిన్ని, కొలికపూడిని "వైసీపీ కోవర్టు"గా అభివర్ణించడంతో ఈ వివాదం వ్యక్తిగత దూషణల స్థాయికి చేరుకుంది. నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, పేకాట క్లబ్ నిర్వాహకులకు పదవులు ఇస్తున్నారన్నది కొలికపూడి ప్రధాన ఆరోపణకొలికపూడి వైఖరిని గమనిస్తున్న విశ్లేషకులు దీని వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉందని భావిస్తున్నారు. పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, దానిని 'దళిత నేతపై అణచివేత'గా చిత్రీకరించి సానుభూతి పొందాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో భేటీ కావడం, స్థానిక వైసీపీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన త్వరలోనే పార్టీ మారతారనే ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి. పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టి సొంతంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక కేడర్‌ను నిర్మించుకోవాలని ఆయన చూస్తున్నారు.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ కొలికపూడికి నోటీసులు జారీ చేసింది. సాధారణంగా క్రమశిక్షణ విషయంలో కఠినంగా ఉండే చంద్రబాబు, కొలికపూడి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఒకవేళ ఆయనను సస్పెండ్ చేస్తే అమరావతి ఉద్యమ నేపథ్యం ఉన్న వ్యక్తిని పంపించేశారనే అపవాదు వస్తుందని, అలాగని వదిలేస్తే మిగిలిన నేతలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని పార్టీ ఆందోళన చెందుతోంది.మొత్తానికి, తిరువూరు ఎమ్మెల్యే వ్యవహారం టీడీపీలో ఒక 'ముల్లు'లా మారింది. అభివృద్ధి జరగడం లేదని ఆయన అంటున్న మాటలు వాస్తవమా లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేస్తున్న రచ్చా అన్నది పక్కన పెడితే, ఇది కూటమి ప్రభుత్వ ప్రతిష్టను మాత్రం దెబ్బతీస్తోంది. కొలికపూడి స్వయంగా తప్పుకుంటారా లేక పార్టీయే వేటు వేస్తుందా అన్నది వేచి చూడాలి.

# పాక్ యూ టర్న్ వెనుక...

- దేశ ప్రజల మనోభావాలను లెక్క చేయని కేంద్ర ప్రభుత్వం
- పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది భారతీయులను పొట్టనపెట్టుకున్న వారితో క్రికెట్ ఆడడం ఏంటి
- ఇది ఆట కాదు జూదం అంటున్న దేశ ప్రజలు
- రోజు రోజుకి దేశ ప్రతిష్టను దిగజారుస్తిన్న కేంద్ర ప్రభుత్వం




న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

రోజుకో మలుపు తిరిగిన భారత్ - పాకిస్థాన్ టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్ ఎట్టకేలకు జరగనుంది. బంగ్లాదేశ్‌తో మొదలైన ఈ వివాదం చిలికి చిలికి ఓ పెద్ద గాలివానలా మారింది. బంగ్లాదేశ్‌ను టీ20 వరల్డ్‌కప్ నుంచి బహిష్కరించిన తర్వాత భారత్‌తో తాము మ్యాచ్ ఆడబోమంటూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు భీష్మించుకుని కూర్చుంది. పాక్ తీరు చూసి దాయాదుల పోరు జరగదేమో అని అందరూ అనుకున్నారు. కానీ ఓ అదృశ్య శక్తి ఎంట్రీతో పాక్ తోకముడవక తప్పలేదు.టీ ట్వంటీ ప్రపంచకప్‌లో భారత్‌తో ఆడకూడదన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న పాకిస్తాన్ చర్యపై ఆ దేశంలో విస్తృత చర్చ జరుగుతోంది.ఆ దేశపు క్రికెటర్లు అనేకమంది దీనిని 'పాక్ విజయం'గా చెప్పుకుంటు న్నారు."ఈ నిర్ణయం తీసుకున్నందుకు శ్రీలంక అధ్యక్షుడు పాకిస్తాన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వాల జోక్యం వల్ల ఈ విషయం ఆట పరిధిని దాటి పోయింది. బంగ్లాదేశ్, ఇతర సభ్య దేశాల ప్రయోజనాల కోసం పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకోవడం అవసరం. ఎందుకంటే భారత్- పాక్ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదా యంతో వాళ్లు కూడా ప్రయోజనం పొందుతారు" అని పాకిస్తాన్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ జియో న్యూస్‌తో అన్నారు" మేము పరిణతితో కూడిన నిర్ణయం తీసు కున్నాం. ఈ టోర్నీలో బంగ్లాదేశ్‌కు ఎదురైన నష్టాలకు పరిహారం దక్కాలి. మా మిత్ర దేశాల కోసం మేము భారత్‌తో మ్యాచ్ ఆడుతున్నాం. మేము కావాలనుకుంటే ఆదాయంలో మా వాటా పెంచాలని డిమాండ్ చేయవచ్చు. కానీ మేమలా చేయలేదు. హుందాగా వ్యవహరించాం" అని మరో క్రికెటర్ అహ్మద్ షాజాద్ అన్నారు.ఈ నిర్ణయంతో పాకిస్తాన్‌తోపాటు మిత్రదేశాల క్రికెట్‌కు మేలు జరుగుతుందని పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు."ఇప్పుడిక దీనిపై రాజకీయాలు అనవసరం. ఈ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించాలి. మేమే గెలిచామని వాళ్లుగానీ, వీళ్లుగానీ చెప్పకూడదు" అని అహ్మద్ షాజాద్ చెప్పారు."భారత్‌కు మాతో సమస్య ఉంటే, మాతో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించేది. కానీ వాళ్లలా చేయలేదు. పాకిస్తాన్ మ్యాచ్ ఆడేలా ఐసీసీ ఒప్పించింది. అంటే పాక్ లేకుండా క్రికెట్ టోర్నీ నడవదని వారికి తెలుసు. క్రికెట్‌కు మా అవసరం ఉంది. మా మిత్ర దేశాల కోసమే మేమిా నిర్ణయం తీసుకున్నాం. ఇది మంచి నిర్ణయం. ఇందులో మేం గెలిచాం" అని పాక్ మాజీ క్రికెటర్ సికిందర్ బఖ్త్ అన్నారు. దీనిపై స్పందించిన బీసీసీఐ, సమస్యను పరిష్కరించడంలో ఐసీసీ పాత్రను కొనియాడింది."ఈ చర్చల ద్వారా బంగ్లాదేశ్ సెంటిమెంట్లను కూడా గౌరవించారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు కొంత ఉప శమనం లభించింది. వాళ్లు కూడా సంతోషంగా ఉన్నారు. ఐసీసీ ప్రయత్నాలను వాళ్లు కూడా అభినందించారు" అని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా అన్నారు."బీసీసీఐ శక్తివంతమైన సంస్థ. అయిన ప్పటికీ అది పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మీద ఆధారపడుతోంది. భారత్‌తో మ్యాచ్ ఆడాలా వద్దా అనేది పాక్ క్రికెట్ బోర్డు నిర్ణయిస్తుంది. మ్యాచ్ ఆడకపోతే విధించే జరిమానా చెల్లించడానికి పాక్ క్రికెట్ బోర్డు దగ్గర డబ్బుల్లేవు. అందుకే పాక్ ఈ మ్యాచ్ ఆడేందుకు ఒప్పుకుంది. బీసీసీఐకి డబ్బులే ముఖ్యం" అని శివ సేన(యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శించారు."ఒక రకమైన డ్రామా నడుస్తోంది. కొన్నిసార్లు వాళ్లు భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదంటారు. తర్వాత ఆడతామంటారు. అన్నీవాళ్ల సంతృప్తి కోసమే చేస్తారు. ఇప్పుడు బంగ్లాదేశ్, శ్రీలంక బతిమాలడంతో వాళ్లు ఒప్పుకున్నారు. భారత్ ఏ స్థాయి లో ఆధిపత్యం చలాయిస్తుందో ఇప్పుడు మనం ఐసీసీకి చూపించాం. అందుకే వాళ్లు ఇదంతా చేస్తున్నారు. దీనికి చికిత్స లేదు" అని భారత సీనియర్ క్రికెటర్ అతుల్ వాసన్ అన్నారు. టీ ట్వంటీ వరల్డ్ కప్‌లో భాగంగా ఫిబ్రవరి15న భారత్‌తో ఆడాల్సిన మ్యాచ్ ఆడేందుకు పాక్ జట్టుకు అనుమతి ఇస్తూ ప్రధాని షాబాజ్ షరీఫ్ నిర్ణయం తీసుకున్నారు. మిత్రదేశాల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, ఐసీసీ ప్రతినిధులు, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సభ్యుల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం గురించి ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు పాక్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహిసిన్ నఖ్వి వివరించారు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అభ్యర్థనలు, శ్రీలంక క్రికెట్ బోర్డు రాసిన లేఖలు, యూఏఈ, ఇతర సభ్య దేశాల సందేశాల ఆధారంగా పాకిస్తాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని బీబీసీ ఉర్దూ తెలిపింది.భారత్‌తో మ్యాచ్ విషయంలో పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస నాయకే కృతజ్ఞతలు తెలిపారు. మరో వైపు కిస్థాన్ రోజుల వ్యవధిలోనే తన మనసు మార్చుకొని, భారత్‌తో మ్యాచ్ ఆడాలని నిర్ణయించు కోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. ఐసీసీ చీఫ్‌గా ఉన్న జై షా పాకిస్థాన్ క్రికెట్ బోర్డును అష్ట దిగ్బంధనం చేశాడని చెప్పొచ్చు. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఇచ్చే రెవెన్యూ వాటాను ఆపేస్తామని, దీర్ఘకాలంపాటు ఆంక్షలు విధిస్తామని ఐసీసీ హెచ్చరించింది. మరోవైపు బ్రాడ్‌కాస్టర్ సైతం రంగంలోకి దిగి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పీసీబీకి వార్నింగ్ ఇచ్చింది. అదే జరిగితే నష్ట పరిహారంగా పీసీబీ భారీ మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది. ఓవైపు ఐసీసీ నుంచి వచ్చే ఆదాయం ఆగిపోయి, మరోవైపు బ్రాడ్‌కాస్టర్‌తో న్యాయపోరాటం చేయాల్సి వస్తే.. పీసీబీ ఆర్థిక కష్టాలు మామూలుగా ఉండవు.ఇక భారత్‌లో టీ20 వరల్డ్ కప్ ఆడబోమంటూ టోర్నీ నుంచి బయటకు వెళ్లిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా.. భారత్‌తో మ్యాచ్ ఆడాలని పీసీబీకి రిక్వెస్ట్ చేసింది. క్రికెట్ మంచి కోసం ఆడండి అని పైకి చెప్పినప్పటికీ.. అసలు కారణాలు మాత్రం వేరే. ఇప్పుడు పాకిస్థాన్ కనుక భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే.. పాకిస్థాన్‌తోపాటు టోర్నీ నుంచి అర్ధంతరంగా వైదొలిగిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుపైనా ఐసీసీ కఠిన చర్యలు తీసుకోవడం ఖాయం. అదే జరిగితే రెండు బోర్డులూ తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదు ర్కొంటాయి. ఈ పరిస్థితి నుంచి తప్పించుకోవడానికి బీసీబీ పాక్‌ను వాడుకుంది.బీసీబీపై పెనాల్టీ విధించొ ద్దని, భారత్ తమ దేశంలో మ్యాచ్‌లు ఆడకపోవడం వల్ల రెవెన్యూ తగ్గుతోంది కాబట్టి.. తమ రెవెన్యూ వాటా పెంచాలని.. భవిష్యత్తులో అండర్-19 వరల్డ్ కప్ లాంటి టోర్నీలను బంగ్లాదేశ్‌లో నిర్వహించేలా చూడాలన్న పీసీబీ డిమాండ్ చేసింది. అయితే బీసీబీపై జరిమానా విధించకుండా ఉండటం, జూనియర్ ఐసీసీ ఈవెంట్లకు బంగ్లా ఆతిథ్యం ఇవ్వడం పట్ల ఐసీసీ సానుకూలంగా స్పందించింది. ఓవైపు బ్రాడ్‌కస్టర్‌తో వార్నింగ్‌లు, రెవెన్యూ వాటాను ఆపేస్తామని ఐసీసీ హెచ్చరికలు.. శ్రీలంక, యూఏఈ క్రికెట్ బోర్డులు రాసిన లేఖలు.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సైతం ఆడమని కోరడం.. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరో దారి లేకుండా చేశాయి. వీటన్నింటి వెనుక ఉన్న శక్తి ఎవరో తెలుసు కదా..!

# అధికారంలో ఎవరుంటే వారితో దోస్తీ

హైదరాబాద్ - సూర్య వాస్తవం



తెలంగాణ రాజకీయాల్లో మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ పార్టీది ఒక ప్రత్యేకమైన శైలి. ఇటీవల అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. "రెడ్డి అయినా, రావు అయినా తమ దగ్గరకు రావాల్సిందే" అని ఆయన అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న రాజకీయ చతురతను, గత కొన్ని దశాబ్దాల ఎంఐ ఎం ప్రస్థానాన్ని పరిశీలిస్తే, ఇది కేవలం ఒక పార్టీ ఆధి పత్యం మాత్రమే కాదు.., అధికార పార్టీలు, ఎంఐఎం మధ్య ఉన్న 'పరస్పర ప్రయోజనాల' బంధమని స్పష్టమ వుతుంది. ఎంఐఎం పార్టీ పుట్టినప్పటి నుంచి అనుసరిస్తున్న ఏకైక సూత్రం "అధికారంలో ఎవరుంటే వారితో దోస్తీ" చేయడం. ఇది సిద్ధాంతాల కంటే ఎక్కువగా ప్రయోజనాల మీద ఆధారపడి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాం నుంచి మొదలుకొని, నేటి తెలంగాణ వరకు ఈ ధోరణి కొనసాగుతూనే ఉంది.గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొంత దూరం ఉన్నప్పటికీ, ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు హయాంలోనూ, ఆపై వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలోనూ ఎంఐఎం అత్యంత కీలక పాత్ర పోషించింది. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పాతబస్తీలో జరిగిన కొన్ని పరిణామాల వల్ల ఎంఐఎం కాంగ్రెస్‌కు దూరమైంది. కానీ, రాష్ట్ర విభజన తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే, కేసీఆర్‌తో ఫ్రెండ్లీ బంధాన్ని కొనసాగించింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్‌తోనూ అదే తరహా అనుబంధాన్ని కొనసాగిస్తోంది.అక్బరుద్దీన్ ఓవైసీ అన్నట్లుగా పార్టీలే తమ దగ్గరకు వస్తాయా? లేక వీరే వెళ్తారా? అనేది ఒక నాణేనికి ఉన్న రెండు పార్శ్వాల వంటిది. కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ వంటి పార్టీలకు ముస్లిం ఓటు బ్యాంకు కీలకం. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30-40 నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్లు గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఎంఐఎంతో దోస్తీ చేయడం వల్ల మైనారిటీల్లో ఒక 'పాజిటివ్ మెసేజ్' వెళ్తుందని, తద్వారా ఆయా వర్గాల ఓట్లు తమకే పడతాయని అధికార పార్టీలు భావిస్తాయి. ఎంఐఎం బలం కేవలం పాతబస్తీలోని ఏడు అసెంబ్లీ స్థానాలకే పరిమితం. పాతబస్తీలో తమ పట్టును నిలుపుకోవాలన్నా, తమ నియోజకవర్గాలకు నిధులు కావాలన్నా, లేదా తమ మద్దతుదారుల వ్యాపార సామ్రాజ్యాలకు రక్షణ ఉండాలన్నా అధికారంలో ఉన్న పార్టీతో సత్సంబంధాలు ఎంఐఎంకు అత్యవసరం.జూబ్లీహిల్స్ బైపోల్ ప్రస్తావన తెస్తూ అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తికరమైనవి. అయితే మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చినట్లుగా, ప్రతి నియోజకవర్గంలోనూ సమీకరణాలు వేరుగా ఉంటాయి. జూబ్లీహిల్స్ వంటి చోట్ల ఎంఐఎంకు గణనీయమైన ఓట్లు ఉన్నప్పటికీ, గెలుపు అనేది అభ్యర్థి వ్యక్తిగత బలం, అధికార పార్టీ మేనిఫెస్టోపై కూడా ఆధారపడి ఉంటుంది. ఇక్కడ ఎంఐఎం మద్దతు 'అదనపు బలం' కావొచ్చు కానీ, అదే 'ఏకైక బలం' అని చెప్పలేం.నిజానికి ఎంఐఎం ఎప్పుడూ 'కింగ్ మేకర్' కావాలని కోరుకోదు. ఎందుకంటే కింగ్ మేకర్ కావాలంటే ప్రభుత్వాలు పడిపోయే స్థితిలో ఉండాలి. కానీ తెలంగాణలో మెజారిటీ ప్రభుత్వాలు ఉన్నా ఎంఐఎం వారితో స్నేహం చేస్తుంది. అంటే వారు 'కింగ్ తో ఉండే పార్టీ'గా ఉండటానికే ఇష్టపడతారు. దీనివల్ల ప్రభుత్వ నిర్ణయాల్లో తమ మాట చెల్లుబాటు అవుతుంది. పోలీస్ యంత్రాంగం, పరిపాలనలో పాతబస్తీపై తమ గుత్తాధిపత్యం కొనసాగుతుంది. విపక్షంలో ఉండి పోరాటాలు చేసే శ్రమ తప్పుతుంది.అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు తమ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి, తమ ప్రాధాన్యతను తగ్గకుండా చూసుకోవడానికి చేసిన 'మైండ్ గేమ్'గా విశ్లేషకులు భావిస్తున్నారు. రెడ్డి అయినా, రావు అయినా చివరకు రాజకీయ ప్రయోజనాల కోసం ఒకరిపై ఒకరు ఆధారపడక తప్పని పరిస్థితి తెలంగాణలో ఉంది. ఎంఐఎంకు అధికారం కావాలి, అధికార పార్టీకి ముస్లిం ఓట్లు కావాలి. ఈ సమీకరణం ఉన్నంత కాలం "ఎవరు ఎవరి దగ్గరకు వెళ్లారు" అనే చర్చ కంటే, "ఎవరు ఎవరిని ఎంత ఉపయోగించుకున్నారు" అనేదే అసలైన రాజకీయం. అక్బరుద్దీన్ వ్యాఖ్యలు కేవలం పైన కనిపించే కోణం మాత్రమే.. లోపల ఉన్నది మాత్రం పక్కా రాజకీయ అవసరాల బంధం.

## బాల్య వివాహాలను అడ్డుకుందాం

**- ఐసీడీఎస్ సీడీపీఓ అనూరాధ**



**అనంతపురం- సూర్య వాస్తవం:** బాల్య వివాహాలతో అమ్మాయిల జీవితం ప్రమాదంలో పడినట్లేనని, అందుకే వాటిని అడ్డుకుందని ఐసీడీఎస్ అనంతపురం అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ అనూరాధ, సూపర్ వైజర్ కదిరి హేమలత పిలుపునిచ్చారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్త భారత్ ప్రచార రథాన్ని అనంతపురం ఐదో రోడ్డులోని ఆర్.కే.నగర్, ఎర్రనేల కొట్టాల, చర్చి స్కూల్ లో బాల్య వివాహాలపై బుధవారం ప్రచారం నిర్వహించారు. సీడీపీఓ అనూరాధ, సూపర్ వైజర్ కదిరి హేమలత మాట్లాడుతూ అనంతపురంలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే ఎదురయ్యే చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తృత అవగాహన అవసరమన్నారు. వివాహ వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. అంతకంటే తక్కువ వయసున్న వారు ఎవరైనా పెళ్లి చేసుకుంటే రెండేళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098కి ఫోన్ చేసి తెలపాలని సూచించారు. అనంతరం బాల్య వివాహ విముక్తి రథంపై సంతకాలు చేశారు. బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ తోపుల వెంకట్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో శివ భక్తులపై దాడి ప్రభుత్వ వైఫల్యమే !

**- పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో ఇరుముడి తీసుకొని దైవ దర్శనానికి వెళ్లిన శివ భక్తులపై పోలీసులు దాడి చేయడం ముమ్మాటికి ప్రభుత్వం వైఫల్యం అని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పుణ్య క్షేత్రంలో లడ్డు కల్తీ విషయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్పిదం చేసి శిక్షణ అనుభవిస్తున్నారని అలాగే ప్రస్తుతం శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో శివ భక్తులపై దాడి చేయించిన ప్రభుత్వం కూడా ఆ ఫలితాన్ని తప్పకుండా అనుభవిస్తుందన్నారు. శివరాత్రి పర్వదినం వస్తున్న సందర్భంలో స్వామి వారిని దర్శించుకోవాలని తండోపతండా లుగా భక్తులు వెళుతుంటారని అలాంటి సమయంలో ప్రతి ఒక్కరికి కూడా రక్షణ కల్పించవలసిన బాధ్యత పోలీసులపై ఉంటుందని ప్రభుత్వంలో భాగమైన పోలీసులు ఇలా భక్తులపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. శివ భక్తులు మండల కాలం దీక్ష చేసి భగవంతుని దర్శనానికి వెళ్తే వారిపై దాడి చేయడం ఏమిటని పేర్కొన్నారు. పుణ్యక్షేత్రాలలో ఇలాంటి దాడులు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ తరపున తప్పకుండా పోరాటం చేస్తామన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం శివ భక్తులకు క్షమాపణలు చెప్పడంతో పాటు శ్రీశైల పుణ్యక్షేత్రంలో శివ స్వాములకు దైవదర్శనాన్ని సులభతరం చేయాలని కోరారు.

## అయ్యప్ప ఆలయంలో అభిషేకాలు పూజలు

**- వైభవంగా హరిహర పుత్రుని పూజా కైంకర్యాలు**
**- ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి సమీ పంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వ హించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి, మధు, గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన, అష్టోత్ర శతనా మావళి, తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారూ! కడప- రాయచోటి - బెంగళూరు
# రైలు మార్గంపై అంత కోపం ఏల?

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** రాయలసీమ సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే కడప- రాయచోటి- మదనపల్లి- బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ నిర్మాణంపై అంత నిర్లక్ష్యం ఎందుకు? కోపం ఎందుకు అని ముఖ్యమంత్రిని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ప్రశ్నించారు. బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం ముఖ్యమంత్రి ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్విని కుమార్‌తో రాష్ట్రానికి చెందిన అనేక రైల్వే ప్రాజెక్టుల గురించి చర్చించినప్పటికీ కడప రాయచోటి బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ నిర్మాణం గురించి అసలు చర్చించకపోవడం దురదృష్టకరం, శోచనీయమన్నారు.

సీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని 2008 -09 రైల్వే బడ్జెట్లో కడప రాయచోటి మదనపల్లి బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ మంజూరు చేయడం జరిగింది. మొత్తం దూరం 255 .40 కిలోమీటర్లు. అందులో 205 కిలోమీటర్లు ఆంధ్ర ప్రదేశ్ లో 50.40 కిలోమీటర్లు కర్ణాటకలో. అంచనా వ్యయం 3038 కోట్ల రూపాయలు. 2010 సెప్టెంబర్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మునియప్ప ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.నాలుగు దశల్లో పూర్తి కావాలి. మొదటి దశ కడప నుంచి పెండ్లిమర్రి వరకు.రెండవ దశ పెండ్లిమర్రి నుంచి మదనపల్లి వరకు.మూడవ దశ మదనపల్లి నుంచి ముల్బాగల్ వరకు.నాలుగో దశ ముల్బాగల్ నుంచి కోలార్ వరకు.50 శాతం నిధులు కేంద్రం, 50శాతం నిధులు రాష్ట్రం భరించే విధంగా ప్రాజెక్టు మంజూరైంది. మొదటి దశ కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21. 80 కిలోమీటర్లు పూర్తయింది.351 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమైంది. ఆంధ్రప్రదేశ్ తన వాటాగా 132. 39 కోట్ల రూపాయలు చెల్లించింది.2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపివేసింది. గోరుచుట్టు పై రోకటి పోటులా ఈ ప్రాజెక్టు అవసరం లేదని ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి 2021 జూన్ 7న లేఖ రాశారు.రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా 19 నెలలు అయినప్పటికీ దీని గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. మంగళవారం ముఖ్యమంత్రి కేంద్ర రైల్వే శాఖ మంత్రితో రాష్ట్రానికి చెందిన అనేక రైల్వే ప్రాజెక్ట్ ల గురించి చర్చించినప్పటికీ కడప బెంగళూరు రైల్వే లైన్ ప్రస్తావన లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఇప్పటికైనా ఈ ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి పనులు త్వరగా ప్రారంభించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**రైతు రుణభారం**

రైతు రుణభారంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉండడం దురదృష్టకరం. జాతీయస్థాయిలో సగటు రైతు రుణభారం 74,121 రూపాయలు కాగా, ఆంధ్రప్రదేశ్లో సగటు రైతు రుణభారం 2,45,000 రూపాయలు ఉండడం గమనార్హం.

**అప్పుల ఆంధ్రప్రదేశ్**

2025 -26 ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది మాసాలలో బడ్జెట్ రూపంలో వివిధ రాష్ట్రాలు చేసిన అప్పులలో కాగ్ నివేదిక ప్రకారము ఆంధ్రప్రదేశ్ అగ్ర భాగాన ఉండడం శోచనీయం. ఉత్తర ప్రదేశ్ రూ.11315 కోట్లు, ఒరిస్సా రూ.911కోట్లు, కర్ణాటక రూ. 19766 కోట్లు, కేరళ రూ.38,124 కోట్లు, తెలంగాణ రూ. 65930 కోట్లు, తమిళనాడురూ. 72,130 కోట్లు, బీహార్ రూ.80,092 కోట్లు అప్పు చేయగా ఆంధ్రప్రదేశ్ 85,269 కోట్ల రూపాయలు అప్పు చేసిందని తులసి రెడ్డి అన్నారు.

**డబులింజన్ కాదు డొక్కు ఇంజన్**

డబుల్ ఇంజన్ సర్కార్‌లో కేంద్రం నుండి ఆంధ్రప్రదేశ్ కు గ్రాంట్ రూపంలో నిధులు ఎక్కువ రావాల్సింది పోయి తక్కువ రావడం విడ్డూరం.

2023 - 24 ఆర్థిక సంవత్స రంలో మొదటి తొమ్మిది మాసాలలో కేంద్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు రూ. 24,018 కోట్లు గ్రాంట్ రూపంలో రాగా, 2025- 26 ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది మాసాలలో కేవలం రు 8771 కోట్ల గ్రాంటు మాత్రమే వచ్చింది. దీన్నిబట్టి చూస్తే డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా, డొక్కు ఇంజన్ సర్కార్‌గా, డబ్బా డబ్బాఇంజిన్ సర్కార్‌గా తయారైందని స్పష్టమవుతోందని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.

## పోరాటాలు ద్వారానే కార్మికుల హక్కులు సాధించుకోవాలి

- ఏఐటీయూసీ నాయకులు
- కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఏఐటీయూసీ పులివెందుల అధ్యక్షులు రామాంజనేయులు ఏఐటీయూసీ పులివెందుల ఏరియా కార్యదర్శి బ్రహ్మం కొత్త కాల్వలు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, యజమానులకు విపరీత లాభాలు తీసుకొస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం ముందు నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందన్నారు. ఇంతవరకూ అమలవుతున్న కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేశారని తెలిపారు. ఈ 11 ఏళ్ల కాలంలో పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెట్టారని దుయ్యబట్టారు. భూములు, గనులను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు సమగ్ర చట్టం లేదని, గ్రామీణ ప్రాంతంలో అమలు చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, స్కీముగా మార్చారని, కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం, వైసిపి మద్దతునిస్తు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కోశాధికారి మల్లేష్, భవన నిర్మాణ సంఘం వేంపల్లి మండల కార్యదర్శి బాలాజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సెక్యూరిటీ గార్డ్ యూనియన్ లోకేష్, చిరు వ్యాపారస్తుల సంఘం నాయకులు రామాంజనేయులు, భవన నిర్మాణ సంఘం వేంపల్లి ఉపాధ్యక్షులు నాగేశ్వరావు, భవన నిర్మాణ సంఘం నాయకులు చలపతి తదితరలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం**
**- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**



**పులివెందుల - సూర్య వాస్తవం :** డ్వాక్రా మహిళలు అతి తక్కువ వడ్డీతో రుణాలు పొంది, పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం పనిచేయాలని పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన డ్వాక్రా సిఓ ఆర్పిల సమావేశంలో ఛైర్మన్ వరప్రసాద్ ఇన్‌చార్జి మిషనర్ మునికుమార్ అధ్యక్షతన పేర్కొన్నారు. పులివెందుల మెప్మా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలోని పేదరిక నిర్మూ లన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి మహిళను లక్షాధికారిని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ మహిళ స్వయం సహాయక సంఘాలలో రుణాలు పొంది స్వసక్తిగా ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా ఆర్పీలు మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప దార్శినికుడు

**- మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ**

**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లె పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ నాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా సమర్పణ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక బీజేపీ నాయకులూ నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ మాట్లాడుతూ కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు అలాంటి వారిలో దీన్ దయాళ్ ఉపాధ్యాయలు ఒకరు అని చెప్పారు. ఏకాత్మతా మానవతావాదం సృష్టి కర్త అయినా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయలు, అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్థిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని చెప్పారు. అలాగే సమాజంలోని అన్ని వర్గాల (అంత్యోదయ) అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సమాజానికి చెప్పిన వ్యక్తి అని చెప్పారు. ఇదే విషయాన్ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆచరణలో పెట్టి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నవంటి ప్రతి పథకాన్ని అట్టడుగున వున్న ప్రతి పేద వాడికి అందేలా చేస్తున్నారన్నారు. ఇదే విషయాన్ని ప్రతి బీజేపీ కార్యకర్త గ్రహించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజన్ కుమార్, శంకర్ రెడ్డి, డీటీడీసీ శ్రీను, మహేష్, ప్రసాద్ రెడ్డి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మహిళల భద్రత కోసం

# డ్రోన్ పెట్రోలింగ్‌ను ఎక్కువగా అమలు చేయాలి

- మాదకద్రవ్యాల నిర్మూలన కోసం బహుముఖ కార్యాచరణను రూపొందించి అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** జిల్లాలోని కళాశాలలు, విద్యాసంస్థలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు డ్రోన్ పట్రోలింగ్‌ను విస్తృతంగా అమలు చేయాలని మాదకద్రవ్యాల నిర్మూలన కోసం బహుముఖ కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పోలీసు శాఖను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఉదయం... జిల్లాలో శాంతి భద్రతలు, మహిళల సంరక్షణ మాదకద్రవ్యాల నిర్మూలన, తదితర అంశాలపై జిల్లా లోని డిఎస్పిలు, ఇన్‌స్పెక్టర్లతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాలో ఐవీఆర్ఎస్ ద్వారా మహిళలపై నేరాలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు, మహిళలపై నేరాలు, నివేదించబడిన కేసులు, అవగాహన కార్య క్రమాలు, మాదకద్రవ్యాలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు నమోదైన కేసులు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై నేరాలను సమూలంగా రూపుమాపేందుకు.. రెవెన్యూ శాఖ సమన్వయంతో సమగ్ర కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం, ఆర్థిక వనరుల ఫ్రీజింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళా విద్యాసంస్థలు, ఆసుపత్రులు, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో డ్రోన్ నిఘాను మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రోన్ పట్రోలింగ్ విధానం, కేసులపై తీసుకున్న చర్యలను అవగాహన కార్యక్రమాలలో తెలియ జేయాలని తెలిపారు. అక్రమ నేరాలకు పాల్పడిన వారి బ్యాంక్ ఖాతాలు, లాకర్ల పరిశీలన అక్రమ కార్యకలాపాలకు మద్దతుగా ఉన్న ఆర్థిక



వనరులను గుర్తించి నిలిపివేయడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆధార్, ఈ–కేవైసీ ఆధారంగా అనుసంధానిత బ్యాంక్ ఖాతాలను గుర్తించడం, ఖాతాలను ఫ్రీజ్ చేయడం వంటి చర్యలు అమలు చేయాలని, అక్రమంగా సంపాదించిన లేదా చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన ఆస్తులను గుర్తించి, అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమీప జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాలలో ఉన్న ఆస్తులు, వాహనాలు, బ్యాంక్ లాకర్లు తదితర వివరాలను కూడా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఒకటి లేదా రెండు కేసుల్లో ఆర్థిక లావాదేవీలు సీజ్ చేస్తే, అది మిగతా నెట్వర్క్ సభ్యులకు గట్టి హెచ్చరికగా నిలుస్తుందని తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై మాట్లాడుతూ.... జిల్లాలో ఇటీవల గుర్తించబడిన అక్రమ నెట్వర్కుల కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం బహుముఖ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నదని, పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పీడీ చట్టం అమలు చేయాలని, తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలోనే కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. యువత పై ప్రత్యేక దృష్టి సారించాలని, గుర్తించబడిన కేసుల్లో ఎక్కువ మంది 20––30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులేనని, యువత అక్రమ కార్యకలాపాల వైపు వెళ్లకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరింత ఎక్కువగా మండల, గ్రామ, కళాశాల, పాఠశాలలలో నిర్వహించాలని అన్నారు. డీ–అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుచేసి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మాదకద్రగాలు నిర్మూలన కోసం డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని, రాత్రి వేళల్లో కూడా పట్రోలింగ్‌కు అనువైన హై కెపాసిటీ డ్రోన్లు వినియోగించుకోవాలని ఈ నేపథ్యంలో డ్రోన్ కార్పొరేషన్ ద్వారా అదనపు డ్రోన్లను తీసుకుని, అవసరమైన పోలీస్ స్టేషన్ పరిధుల్లో డ్రోన్ పట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. డ్రోన్ పట్రోలింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని, నేరాల నివారణకు ఇది ప్రభావవంతమైన చర్యగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలో ఈగల్ క్లబ్ సభ్యుల సమావేశాలను ఏర్పాటు చేయాలని, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఈగల్ క్లబ్ కు చేరవేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 100శాతం ఫలితాలకు కార్యాచరణను

# సమర్థవంతంగా అమలు జరపండి

- డైట్ అధ్యాపకులు మార్ల ఓబుల్ రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** పదవ తరగతి విద్యార్థులకు కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలు జరిపి 100శాతం ఫలితాలకు కృషి చేయాలని డైట్ సీనియర్ అధ్యాపకులు మార్ల ఓబుల్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. వేంపల్లి మండల కేంద్రంలోని పలు పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, ఎఫ్ ఎల్ ఎన్ ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులలో 100శాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో వందరోజుల కార్యచరణ ప్రణాళికను ప్రభు త్వం అమలు పరుస్తున్నదని అన్నారు.

ఈ కార్యచరణలో భాగంగా ప్రతిరోజు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మంచి ప్రగతి కనబరచిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ గాను, ప్రగతిలో వెనుకబడిన విద్యార్థులను రైజింగ్ స్టార్స్ గాను విభజించారన్నారు. రైసింగ్ స్టార్స్ కు పునరభ్యసన తరగతులు నిర్వహించి విద్యా ప్రగతి సాధించేటట్లు చూడా లని సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి–1 వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వేంపల్లి మండ లంలోని అన్ని పాఠశాలలు పదవ తరగతిలో 100శాతం ఫలితాలు సాధించేటట్లు కార్యచరణ ప్రణా ళికలు అమలు జరుపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. ఎక్కువ రోజులు బడికి హాజరు కాని విద్యార్థుల కొరకు ప్రత్యేక రెసిడెన్షియల్ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలలో అమలు జరుగుతున్న ఫౌండేషన్ లిటరసి, న్యూమరసి కార్యక్రమం అమలును మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్, భారతి, ఉర్దూ పాఠశాలలో తనిఖీ చేశారు. ప్రాథమిక ప్రక్రియలైన చదవడం, రాయడం, గణిత చతుర్విధ ప్రక్రియలు విద్యార్థులకు అందరికీ వచ్చేటట్లు మార్చి నెల 24వ తేదీ వరకు అన్ని పాఠశాలలు తప్పనిసరిగా ఎఫ్ ఎల్ ఎన్ ను అమలు జరపాలని ప్రాథమిక పాఠశాలల ఉపా ధ్యాయులకు ఆయన సూచించారు.

వేంపల్లి మండలంలో పదవ తరగతి కార్యచరణ కార్యక్రమంతో పాటు యఫ్ఎల్‌యన్ అమలు తీరు చక్కగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి – 2 స్టాలిన్ ఇషాక్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఖయ్యూం, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, అమ్మన్ని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పన్నులు సకాలంలో చెల్లించి

# మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

- మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మునికుమార్

**పులివెందుల– సూర్యవాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ మునికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా 2025–2026 ఆర్థిక సంవ త్సరానికి పులివెందుల పురపాలక సంఘంలో వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లకు గాను మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ మునికుమార్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఇందులో



భాగంగా స్థానిక గోవింద రాజా టెక్స్టైల్స్ వారు మున్సిపాలిటీకి దాదాపు 73 లక్షలు బాకీ ఉన్న కారణంగా వారికి తన సిబ్బందితో కలిసి స్పెషల్ నోటీస్ ఇచ్చి గడువు లోపల చల్లించనచో చట్ట రీత్యా చర్యలు చేపడ తామని వారికి తెలియజేశారు. ప్రజలు కూడా మున్సి పాలిటీకి చెల్లించవలసిన పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లింగాల తహాశీల్దారుగా రామచంద్రుడు

- ప్రజలకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- బాధ్యతలు చేపట్టిన రామచంద్రుడు



**లింగాల – సూర్య వాస్తవం :** లింగాల మండల తహాశీల్దారుగా రామచంద్రుడిని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తొండూరు మండల తహ శీల్దారుగా పనిచేస్తున్న రామచంద్రుడు ప్రస్తుత బదిలీల్లో లింగాల తహాశీల్దారుగా నియమితులయ్యారు. బుధవారం ఉదయం లింగాల తహాశీల్దార్ కార్యాలయంలో రామచంద్రడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రామచంద్రుడు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# గ్రామాలలో విస్తారంగా చామంతి సాగు



**తొండూరు – సూర్య వాస్తవం :** తొండూరు గ్రామాలలో రైతులు చామంతి పంటను విస్తారంగా సాగు చేశారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో వివిధ రకాలైన కూరగాయలు, ఉద్యాన పంటలతో పాటు పూల సాగుపై మక్కువ చూపుతున్నారు. ఈ మేరకు మండలంలో బంతి, చామంతి, కనకాంబరం, లిల్లీ తదితర రకాల పూలను సాగు చేస్తున్నారు. రైతులు పూల మొక్కలను సాగు చేయాలంటే ఎకరాకు రూ. లక్ష నుంచి రూ.1.5 లక్ష వరకు ఖర్చు చేయాల్సి ఉంది. బుర్ర చామంతి,డెకరేషన్ చామంతి రకాలపై మండలంలోని రైతులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు.

# వేముల, వేల్పులగ్రామాలలో పొలం పిలుస్తుంది

- పీఎం కిసాన్ నమోదు ప్రక్రియ

**వేముల – సూర్య వాస్తవం :** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం



వేముల, వేల్పుల గ్రామాలలో చీని చెట్లను వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు పరిశీలించారు. సదానంతరం వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు మాట్లాడుతూ మండలంలో 6,332 మంది రైతులు ఉండగా 4440 మంది రైతులు పిఎం కిసాన్ నమోదు చేయించుకున్నారు. ఇంకా 1892 మంది రైతులు పీఎం కిసాన్ నమోదు చేయించుకోలేదు. పిఎం కిసాన్‌లో రైతులు నమోదు చేయించుకోకుంటే వాళ్లకు పిఎం కిసాన్ డబ్బులు ఖాతాలో జమ కావని, తప్పనిసరిగా పీఎం కిసాన్ నమోదును రైతు సేవ కేంద్రంలో చేయించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఈఓ సురేష్, విహెచ్ఎ నియజ్ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత

- సేవలు ఆలస్యం - ప్రజల ఆవేదన




**తొండూరు– సూర్య వాస్తవం:** తొండూరు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటికే తక్కువ మంది సిబ్బందితో కార్యాలయ పనులు నిర్వహించాల్సి వస్తుండగా, ప్రస్తుతం ప్రవేశ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్యాలయంపై పని ఒత్తిడి మరింత పెరిగింది. రెవెన్యూ కార్యాలయంలో రోజూ అనేక మంది ప్రజలు సర్టిఫికెట్లు, భూ సంబంధిత సమస్యలు, పింఛన్, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఈకేవైసీ, మీ–సేవ పనుల కోసం వస్తుంటారు. అయితే అవసరమైన సిబ్బంది లేకపోవడంతో పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ఉన్న కొంతమంది సిబ్బందిపై పనిభారం ఎక్కువ పడుతోంది. దీని వల్ల ప్రజలకు సకాలంలో సేవలు అందించడం కష్టంగా మారుతుందని అధికారులు కూడా పేర్కొంటున్నారు. కార్యాలయంలో సిబ్బంది సంఖ్య పెంచి ప్రజలకు తక్షణ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకం

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- మొలకలచెరువు మండలంలో నరేగా నిధులతో నిర్మించిన రహదారిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని మూలకలచెరువు మండలంలో 90 లక్షల రూపాయల నరేగా నిధులతో కదిరి రోడ్డు నుండి కనుగొండ రాయ స్వామి దేవాలయం వరకు నిర్మించిన రహదారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నరేగా నిధులతో నిర్మించిన రహదారులపై పలు వివరాలను జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఈ సంవత్సరం మార్చిలోగా 51 కోట్ల రూపాయల నరేగా నిధులతో పూర్తి చేయాల్సిన రహదారుల నిర్మాణాలను మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశిం చారు. మొత్తంగా 2025-26వ సంవత్సరానికి 75 కోట్ల రూపాయల నరేగా నిధులతో రహదారుల నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశిం చారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కార్యక్రమంలో పూర్తి చేయాల్సిన 17 పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ ప్రజలు నివసించే గ్రామాలతో అనుసంధానం కల్పించే రహదారులకు ఎంజీఎన్ఆర్ఈ జీఎస్ కింద తక్షణ అనుమతులు పొంది పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాల నివాస ప్రాంతాలకు మౌలిక వసతులు చేరే విధంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు పొంది పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల మరియు సామాజిక అభివృద్ధి సాధనలో మౌలిక సదుపాయాల నిర్మాణమే కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్డీటికీ మొండిచేయి చూపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఎస్పీ నాయకులు




**పామిడి - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని బీఎస్పీ రాయలసీమ ఇన్‌ఛార్జి గద్దల నాగ భూషణం, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య మండల నాయకుడు రామాంజనేయులు మీడియా సమావేశం నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అట్టడుగు వర్గాలకు చెందిన వారిని ఆర్డిటి సంస్థ విద్యా, వైద్యం ఉపాధి అందిస్తుంది. కానీ గత మూడు సంవత్సరాలుగా ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చెయ్యడం లేదు. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ నుంచి లక్షల మంది ప్రజలు లబ్ది పొందారు. రెండు మూడు సార్లు కలెక్టరేట్ ముట్టడి చేస్తే ఈ స్పందనని రాష్ట్ర ప్రభుత్వానికి తద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ ఎటువంటి డోకా లేదని కేంద్ర ప్రభుత్వం ఎంపీలతో హోమ్ శాఖామంత్రి అమిత్ షా ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఆర్డిటికీ పూర్వవైభవం వస్తుందని అనంతపురం జిల్లాలోని ఆర్డిటి నిరంతరం సేవలు కొనసాగుతాయని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేశారు. కానీ రెండు నెలలు గడుస్తున్నా ఆర్‌డిటి ఆస్తులు అమ్ముకొని ఆర్డిటి ఇకమీదట ఉండకపోవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ ఏ రెన్యూవల్ గురించి పట్టించుకోవడం లేదు రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం మనువాది ప్రభుత్వాలు అట్టడుగు వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీలు కులవృత్తి చేసుకొని ఉండాలి విద్యా వైద్యం ఉపాధి అందటానికి వీలు లేదు ఆర్డిటి ఉంటే విద్య వైద్యం ఉపాధి కల్పిస్తుందని ఇంటర్ నుంచి పీజీ వరకు ఆర్డిటి అందిస్తుంది విదేశా లలో విద్య డాక్టర్లు ఇంజనీర్లు వివిధ ఆర్డిటి సమస్త ద్వారా ఎంతోమంది ఉద్యోగాలు వచ్చాయని ఆర్ డి టి సంస్థ ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల వారిని అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళుతుందని ప్రభుత్వం చేయలేని పని ఆర్డిటి చేస్తుందని అలాంటి ఆర్డిటిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయకపోవడం ఎంతో బాధాకరమైన విషయం అని ప్రతి ఒక్కరూ ఆర్ డి టి నుంచి లబ్ధి పొందిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై మనమంతా కలిసి ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాయలసీమ ఇన్చార్జ్ గద్దల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు ఏం. వెంకటయ్య, గుత్తి మండలం నాయకుడు రామాంజనేయులు సుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు అండగా జిల్లా కో-ఆపరేటివ్
# సహకార సంఘం సొసైటీ

- వై నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ ఛైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**కర్నూల్ - సూర్య వాస్తవం :** కర్నూలు నగరంలోని జిల్లా కో-ఆపరేటివ్ సహకార సంఘం ఆఫీసులో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం జిల్లా కో-ఆపరేటివ్ సహకార సంఘం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరకు కందులను కొనుగోలు చేయడం అలాగే రైతులకు కావాల్సిన మందులను అందుబాటులో ఉంచి వారి అభివృద్ధి దిశగా డిసిఎంఎస్ పని చేస్తుందని అలాగే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాకమును వైసిపి ప్రభుత్వంలో డిసిఎంఎస్ నిర్వీర్యం చేయడం జరిగిందని, దానిని అభివృద్ధి చేస్తూ డీసీఎంఎస్ జనసత్వాలు కలిగించడం కొరకు అన్ని డిపార్ట్మెంట్ వారితో, ప్రజా ప్రతినిధులతో, కలెక్టర్‌తో అనుసంధానమై వారికి నూతన జనసత్వాలను కలిగించడానికి నివేదిక అందించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నూతన జనసత్వాలను కలిగించుట కొరకు త్వరలోనే కలవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లాకు సాగునీరు గాని, తాగునీరు, హైకోర్టును మంజూరు చేయడంలో, ఓర్వకలను పారిశ్రామిక హబ్బుగా అభివృద్ధి చేయడంలోనూ, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకొనివెళుతున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అలాగే ప్రధాని మోడీ కి, లోకేష్ కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మన రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ ప్రభుత్వం రాకమును పు తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు నారా లోకేష్ చేసిన వాగ్దానాలు టిడిపి ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లోనే పూర్తి చేసి చూపించిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ రెండు సంవత్సరాలలో సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి మెగా డీఎస్సీ పెన్షన్ పథకం దీపం పథకం ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటిన్, తల్లికి వందనం పథకాలతో ముందుకు వెళుతూ కర్నూలు జిల్లాలోని మొట్టమొదటి సారిగా క్యాన్సర్ హాస్పటల్ స్థాపించి వైద్య రంగంలో ముందుకు వెళ్తుందని. తెలియజేశారు.. అలాగే డీసీఎంఎస్ కార్యాలయ సిబ్బంది ద్వారా రైతుల అభివృద్ధికి పాటుపడుతుందని తెలియజేశారు.

# 17వ తేదీ లోపు ఇంటి పన్ను చెల్లించాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** ఈ నెల 17వ తేదీలోపు ఇంటి పన్ను, నీటి పన్ను లు చెల్లించాలని లక్కిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శి నరసింహులు మాట్లా డుతూ 17వ తేదీ తర్వాత ఎవరైనా ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తే వారు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కాబట్టి ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమ నించి సకాలంలో ఇంటి పన్ను, నీటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కురుగొండ్ల పక్కాలోకల్

- వైసీపీకి దక్కిలి టీడీపీ కౌంటర్




**దక్కిలి- సూర్య వాస్తవం :** వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ దక్కిలి మండలం పాతనాలపాడు గ్రామానికి చెందిన వారిని, ఆయన ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే అక్షరాభ్యాసం నేర్చుకున్నారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పక్కా లోకల్ అని దక్కిలి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మాట్లాడారు. బుధవారం దక్కిలి మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయం పత్రిక సమావేశంలో సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరిలో వైకాపా నాయకులు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్థానికతపై ఏదో రాద్ధాంతం చేస్తున్నారని వాస్తవానికి ఎవరు లోకల్ ఎవరు నాన్ లోకల్ అనేది వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. పార్టీలు వేరైనా వెంకటగిరి నియోజకవర్గం నుండి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి మంత్రిగా, ముఖ్యమంత్రిగా, రాజ్యలక్ష్మి మంత్రిగా పనిచేశారని వాళ్లను తమ వారిగా గౌరవిస్తామని, ప్రజలకు రాజకీయంగా సేవ చేయడానికి లోకల్ నాన్ లోకల్ ప్రస్తావన మేము గాని మా పార్టీ గాని తీసుకుని రాలేదన్నారు. తిరుమల లడ్డు వ్యవహారం ప్రజలు, ఏడుకొండల స్వామి చూసుకుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో దక్కిలి మండలం వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ( సుధీర్ రెడ్డి ) గెరిటీ చెంచయ్య యాదవ్, సర్వేపల్లి రత్నయ్య,దందోలు. పెంచల రెడ్డి, దక్కిలి సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో పారిశుధ్య పనులు చేయించిన కౌన్సిలర్



**కదిరి- సూర్య వాస్తవం :** కదిరి పట్టణంలోని 23వ వార్డులో చాలాకాలంగా అస్తవ్యస్తంగా ఉన్న మురికినీటి కాలువలను కౌన్సిలర్ షాన్వాజ్ బుధవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ద్వారా పనులు చేయించారు. 23వ వార్డులోని టింకర్ వీధిలో ప్రజలు సుదీర్ఘకాలంగా మురుగునీటి కాలువలతో ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ప్రజలతో పాటు అవార్డు కౌన్సిలర్ కూడా మున్సిపల్ కమిషనర్‌తో పాటు శానిటేషన్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన స్పందించకపోవడంతో కౌన్సిలర్ స్వయంగా రంగంలోకి దిగి పారిశుధ్య పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆ వీధి ప్రజలు కౌన్సిలర్ షాన్ వాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, అర్బాజ్, అజిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో
# 104 వాహనాలు మాయం

- మరమ్మతులు ఉన్నాయని పక్కన పెట్టి డంపింగ్ యార్డ్‌కు తరలింపు




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** 104 వాహనాలను దొంగలించారంటూ 6 నెలల తర్వాత.. జిల్లా వైద్యాధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరి అనుమతి లేకుండానే సిబ్బంది డంపింగ్ యార్డుకు తరలించారు. 104 వాహనాలను ధ్వంసం చేసి వాటి సామాన్లు అమ్ముకున్నారని పలు ఆరోపణలు డంపింగ్ యార్డులో ధ్వంసం చేస్తున్న వీడియో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తొండపాడు శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం తొండపాడులో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామి ఆలయంలో ఈవో శోభ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం హుండీ లెక్కింపు నిర్వహించారు. గతేడాది అక్టోబర్ నుంచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 14,97,832 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# 'స్వయంభు'ను ఆదరించండి : నిఖిల్

"హ్యాపీ డేస్' సినిమా వచ్చి 19 ఏళ్లవుతోంది. ఇది నా 22వ సినిమా. 'స్వయంభు' సినిమాను ఒళ్లు దగ్గర పెట్టుకుని చేశా. ఈ జర్నీలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశా. అన్ని సమయాల్లో మీరంతా తోడున్నారు. గత రెండేళుగా నేను కనిపించలేదు. కార్తికేయ 2 తర్వాత మంచి సినిమాతో మీ ముందుకు రావాలనుకున్నాను. ఒళ్లు దగ్గర పెట్టుకుని, భయపడుతూ, జాగ్రత్తగా చేసిన సినిమా స్వయంభు. నిఖిల్ మావాడు అని గర్వంగా చెప్పుకునేలా ఈ మూవీ ఉంటుంది.

ఎంతోమంది పోరాటయోధుల వల్లే మన దేశం ఈరోజు ఇలా ఉంది. కొన్నిసార్లు వారి గురించి మన పుస్తకాల్లో కూడా ఉండదు. వెయ్యేండ్ల కిందట జరిగిన కథ ఇది. యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తీశాం' అని కథానాయకుడు నిఖిల్ అన్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఘన విజయం అందుకున్న నిఖిల్ 'స్వయంభు'తో త్వరలో ప్రేక్షకులను అలరించబోతున్నారు. 'స్వయంభు' సినిమా టీజర్‌ను బుధవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు.

నిఖిల్‌కు జోడీగా నభా నటేష్, సంయుక్త నటిస్తున్నారు. సునీల్ సుబ్బరాజు, సత్య కీలక పాత్రలు పోషించారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో భువన్, శ్రీకర్ నిర్మించారు. రవి బస్రూర్ సంగీతం అందించారు. రాబోయే వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.

# యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ కు నచ్చేలా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా





## డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని

హైదరాబాద్ బ్యూరో : సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు ధీరజ్ మొగిలినేని.

– పదిహేను రోజుల క్రితం "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా చూశాను. మూవీ బాగా నచ్చింది. ప్రమోద్ అన్నకు వంశీ అన్నకు కాల్ చేసి ఈ సినిమా నేను డిస్ట్రిబ్యూట్ చేయాలని అనుకుంటున్నా అని అడిగాను. వారు ఓకే చెప్పడంతో ఈ ప్రాజెక్ట్ టేకప్ చేశాను. ఇది చెన్నై బ్యాక్ డ్రాప్ లో సాగే మంచి లవ్ స్టోరీ మూవీ. టైటిల్ చూసి ఇదోదే ఓన్లీ యూత్ చూడాల్సిన సినిమా అనుకుంటున్నారు. అది నిజం కాదు. ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. శివ, మిత్ర అనే రెండు క్యారెక్టర్స్ జర్నీ చూస్తారు.

– "కపుల్ ఫ్రెండ్లీ" మూవీలో లివ్ ఇన్ రిలేషన్ షిప్ గురించి కేవలం 15 నిమిషాలు మాత్రమే సీన్స్ ఉంటాయి. మిగతా అంతా మిత్ర, శివ అనే జంట ఒకరికొకరు పరిచయం అయ్యాక వారి జీవితాలు ఎలా మారాయి. వీళ్లు ఒకరి కొకరు ఎలా సపోర్ట్ చేసుకున్నారు అనేదే చూపిస్తున్నాం. హీరో నెల్లూరు నుంచి వచ్చి చెన్నైలో ఇంటీరియర్ డిజైనర్ గా సెటిల్ అవ్వాలని ప్రయత్నిస్తుంటాడు. హీరోయిన్ చిత్తూరు నుంచి చెన్నై జాబ్ కోసం వస్తుంది. వీళ్లు కలిశాక ఏమైంది అనేది కథ

– ప్రస్తుతం చెన్నై లవ్ స్టోరీ షూటింగ్ జరుగుతోంది. సంగీత్ శోభన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. అలాగే చిన్న పిల్లలతో ఓ చిల్డ్రన్ మూవీ చేస్తున్నాం. అది సమ్మర్ లో రిలీజ్ చేస్తాం. కొందరు స్టార్ హీరోలతో స్క్రిప్ట్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో ఒక స్టార్ తో మా సంస్థలో మూవీ అనౌన్స్ చేస్తాం.



# ఇండియాతో ఆడతాం : పాకిస్థాన్



లాహోర్ : టి 20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌పై నెలకొన్న ప్రతిష్టంభన వీడింది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15న శ్రీలంకలో యథావిధిగా జరగనుంది. తమ జట్టును మైదానంలోకి దిగేందుకు అనుమతిస్తూ సోమవారం సాయంత్రం పాకిస్తాన్ ఓ ప్రకటన విడుదల చేసింది. తన మిత్రదేశాల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రతినిధులు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం గురించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోహిసిన్ నఖ్వీ అంతకుముందు అధికారికంగా షాబాజ్ షరీఫ్‌కు తెలియజేశారు.

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు చేసిన అధికారిక అభ్యర్థనలు.. శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇతర సభ్య దేశాల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు పాకిస్తాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ సోమవారం సాయంత్రం శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకేతో ఫోన్‌లో మాట్లాడారు. " ప్రస్తుత ప్రతిష్టంభనను సామరస్యంగా పరిష్కరించుకోవాలని శ్రీలంక అధ్యక్షుడు పాకిస్తాన్ ప్రధాన మంత్రిని అభ్యర్థించారు " అని ప్రభుత్వ ప్రకటనను తెలిపారు. ప్రభుత్వ ప్రకటన ప్రకారం.. " మిత్రదేశాల దేశాల అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని, పాకిస్తాన్ ప్రభుత్వం ఫిబ్రవరి 15, 2026న ఐసీసీ పురుషుల టి 20 ప్రపంచ కప్ షెడ్యూల్ చేసిన మ్యాచ్ కోసం పాకిస్తాన్ జట్టును మైదానంలోకి దిగాలని ఆదేశించింది. " "క్రికెట్ స్ఫూర్తిని కాపాడుకోవడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నాం" అని ఆ ప్రకటనలో పేర్కొంది.

**టి 20 ప్రపంచ కప్ పూర్తి షెడ్యూల్ ....** ఫిబ్రవరి 7న ప్రారంభమైన టి20 ప్రపంచ కప్ మార్చి 8 వరకు కొనసాగుతుంది. ఈ 30 రోజుల్లో ఎనిమిది వేర్వేరు వేదికలలో మొత్తం 55 మ్యాచ్‌లు జరుగుతాయి. టి-20 పురుషుల ప్రపంచకప్ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. భద్రత కారణాల దఅష్ట్యా బంగ్లాదేశ్ ప్రభుత్వం తన అన్ని మ్యాచ్‌లను భారత్ వెలుపల నిర్వహించాలని ఐసిసి ని కోరింది. ఐసిసి అందుకు అంగీకరించకపోవడంతో బంగ్లాదేశ్ టోర్నీ నుంచి వైదొలగిన సంగతి విదితమే.

## ఆకృతికి రజతం, అంజుమ్‌కు కాంస్యం



### – ఆసియా రైఫిల్ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: ఆసియా రైఫిల్, పిస్టల్ ఛాంపియన్‌షిప్‌లో ఆకృతి దహియ, అంజుమ్ మోద్గిల్ రజత, కాంస్య పతకాలతో మెరిసారు. మంగళవారం జరిగిన మహిళల 50మీ. రైఫిల్-3 పొజిషన్‌లో 24ఏళ్ల ఆకృతి దహియ రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని చేజిక్కించుకుంది. ఇక కజకిస్తాన్‌కు ఎందిన సోఫియా(358.2పాయింట్లు) ప్రపంచ రికార్డు స్కోర్‌తో స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకోగా.. భారత్‌కే చెందిన ఆషీ చౌప్కే(330.9పాయింట్లు) మూడో స్థానంలో కాంస్య పతకానికే పరిమితమైంది. ఇక మహిళల టీం షూటింగ్‌లో భారతజట్టు 1756.86పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకోగా.. జూనియర్ మహిళల పొజిషన్-3లో ప్రాచి గైక్వాడ్ 353.3పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది.

# విద్యలో మహిళలు రాణించాలి



## - ఎంపీడీవో నటరాజ్

**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :** మహిళలు విద్యలో రాణించాలని కొత్త చెరువు ఎంపీడీవో నటరాజ్ పేర్కొన్నారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర విద్యా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నటరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళాభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ ముందుకు వెళ్తోందన్నారు. అందులో భాగం గానే నిరక్ష రాశులను అక్షరాస్యులుగా మార్చడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పి స్తోందన్నా రు. మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే రాష్ట్రం కూడా పురోగతిలో ఉంటుంద ని వివరించారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కుటుంబాలను కూడా అభివృద్ధి బాటలో పయనింపచేస్తుందని వివరించారు. వయోజన విద్య సూపర్వై జర్ రెక్కమాను సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వయో జన విద్య ద్వారా నిరక్షరాశులు అక్షరాసులుగా మారా లని పేర్కొన్నారు. ప్రత్యేకించి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిరక్షరాస్యత శాతాన్ని తగ్గించాలని కృత నక్షత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అందు వల్ల మహిళలు కూడా సాయంత్రం వేళలో సమయం దొరికినప్పుడు అంగన్వాడీ కేంద్రాల్లో కానీ గ్రామ సచి వాలయంలో కానీ అనుకూలం ఉన్నచోట ప్రతిరోజు కనీసం ఒక గంట సేపు పుస్తకా లను చదవాలన్నారు. కుటుంబంలో మహిళలు చదువుకున్న ప్పుడే పిల్లలు కూడా ప్రయో జకులు అవతా రన్నారు. ప్రధానంగా మహిళలు చదువుకున్నప్పుడే కుటుంబం కూడా అభివృద్ధి బాట లో పయనించడానికి అవకాశం ఉంటుందన్నారు కనీసం సంతకం చేయడం ఎక్కడైనా ఊర్లకు వెళ్లేటప్పుడు బస్సులో ఊరి పేర్లు చదివే విధంగా చదువు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు విద్యను ఎవరు దొంగలించలేరని విద్య ద్వారా ఎంతైనా అభివృద్ధి సాధించవచ్చున్నారు. అనంతరం మహిళలకు పెన్సిల్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వెలుగు ఏపీఎం నారాయణమ్మ, క్లస్టర్ కోఆర్డి నేటర్లు రామాంజినేయులు, సదాశివారెడ్డి, నాగమణి సురేష్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రూ.1200 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్
# పాత బకాయిలు విడుదల

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** గత ప్రభుత్వం బాధ్యతారాహిత్యంతో



పెండింగ్‌లో పెట్టిన నిధులలో రూ. 1,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకూడదనే ఏకైక లక్ష్యంతో ఈ నిధు లను మంజూరు చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అహ ర్నిశలకు కృషి చేస్తున్న'చీఫ్ జాబ్ క్రియేటర్' విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కేవైసీ సురక్షిత బ్యాంకింగ్‌కి తొలి అడుగు

## - కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు

**వేంపల్లె - సూర్య వాస్తవం :** స్థానిక పట్టణంలోని మదీనాపురం గ్రామంలో 2026



ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా "కేవైసీ సురక్షిత బ్యాంకింగ్‌కి తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డిజిటల్ లావాదేవీల కోసం కేవైసీ తప్పనిసరి అని చెప్పారు. కేవైసీ ఒక బ్యాంకులో చేసినా సరే, 14 అంకెల ఆధార్ ద్వారా ఇతర బ్యాంకుల్లో కూడా ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేకుండా కేవైసీ అప్డేట్ చేసు కోవచ్చని వివరించారు. అలాగే కేవైసీ ద్వారా జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. "చాలా డబ్బులు వస్తాయని, ఖాతా డీటెయిల్స్ చెప్పండి" అనే పేరుతో వచ్చే అపరిచిత వ్యక్తులకు ఖాతా వివరాలు ఇవ్వకూడదన్నారు. ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి అనీల్, వివోఏ మహబూబ్ ఖాన్, వేంపల్లి సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

# మద్యం షాపులతో మా కాపురాలు గుల్ల

## - బుద్ధుడు, అంబేద్కర్‌కు అవమానం అంటున్న అంబేద్కర్ నగర మహిళలు

**డక్కిలి- సూర్య వాస్తవం :** మండలంలోని వెంబులూరు పంచాయతీలోని అంబేద్కర్ నగర్లో ప్రభుత్వ బెల్ట్ షాపులు మూడు అనాధికారికంగ 24 గంటలు మద్యం విక్రయిస్తున్నట్లు అంబేద్కర్ నగర్ మహిళలు బుధవారం డక్కిలి పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు కూడా మా అంబేద్కర్ నగర్ గ్రామంలో మద్యం బెల్ట్ షాపులు ఉండేటివి కాదని, ఇప్పుడు మూడు ప్రభుత్వ బెల్ట్ షాపులు నడుపుతున్నారని దీనితో మా కాపురాలు సర్వ నాశనం అయిపోతున్నాయని ఆవేదన చెందారు. చాలా వరకు గ్రామంలో కాయ కష్టం చేసి బ్రతుకుతు న్నారని, సెంట్రింగ్ పని, ఆటోలు నడుపుకుంటూ జీవం సాగిస్తు న్నారని, మరి కొందరు బాగా చదువుకొని ఉద్యోగాలు కూడా చేసుకుంటున్నారని మద్యం బెల్ట్ షాపులు ఉన్నందువలన మద్యానికి బానిసలుగా మారి డబ్బంతా మధ్యానికి తగలబెట్టి నిత్యం కుటుంబాలు గ్రామాలలో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని, బెల్ట్ షాపులు వేత్తెయ్యాలని, వారిపై చర్యలు తీసుకోవాలని డక్కిలి పోలీసులకు, వెంకటగిరి ఎక్సైజ్ శాఖకు పలుమార్లు విన్నవించుకున్నా వారు అటువైపు కన్నెత్తిన చూసిన పాపాన లేదని మహిళలు కన్నీటిపర్వతం చెందారు. గ్రామంలో త్రాగుడు మూలంగా చిన్న వయసులోనే యువ కులు, నడివయసు వారు అనారోగ్యాలు బారిన పడి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోవడమే కాక వీధిని పడుతున్నారని మాట్లాడారు.



బెల్ట్ షాప్ నిర్వాహకులను ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట చెప్పుకోండి మాకు అడ్డు లేదని మమ్మల్ని అవమానంగా మాట్లాడుతున్నారని, చివరకు బెల్ట్ షాప్ నిర్వాహకులు మా కుటుంబాలలో ఒకరికి ఒకరకి చిచ్చులు పెడుతున్నారని ఆవేదన చెందారు. అంబేద్కర్ నగర్ ప్రశాంతతకు, చైతన్యానికి దిక్కుచిలా ఉండేదని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, ప్రపంచ శాంతి స్వరూపుడు గొప్ప మానవిలువలు బోధించిన గౌతమ బుద్ధుడు విగ్రహాలు ఉన్న గ్రామం మద్యం మహమ్మరితో అంబేద్కర్ నగర్ అంటేనే మద్యానికి నిల యంగా ఉందని మహిళలు ఆక్రో శిం ఇచారు. తక్షణం బెల్ట్ షాప్ నిర్వాహకులపై సంబంధిత శాఖ వారు చర్యలు తీసుకుపోతే తిరుపతి జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టు కుంటామని వారు మాట్లాడారు.

# పోలేరమ్మ గుడిని పర్యవేక్షించిన మఠాధిపతి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి అనుబంధంగా ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ దేవస్థానం వద్ద బుధవారం రాత్రి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో ఇదే దేవస్థానం నందు ఏడాదిలోనే రెండుసార్లు హుండీ చోరీ జరిగింది. గతాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రస్తుత నూతన మఠాధిపతి రాత్రివేళ ఈ ఆకస్మిక తనిఖీ చేయడం పై కందిమల్లాయపల్లె పుర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గతంలో రెండు సార్లు హుండీ చోరీ చేసిన దుండ గులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రస్తుత పీఠాధిపతి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# స్టాఫ్ నర్స్‌పై వేటు

## – వైద్యం అందక వ్యక్తి మృతి అన్న కథనాలపై స్పందించిన అధికారులు

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** ఈనెల 9వ తారీఖున" వైద్యం అందక వ్యక్తి మృతి"అన్న కథనాలపై విధి నిర్వహణలో అలసత్వం వహించిన స్టాఫ్ నర్స్ వై.రామలక్షుమ్మను సస్పెన్స్ చేయడం జరిగింది. వివరాల్లో వెళితే పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠాన్ని దర్శించేందుకై శ్రీకాళహస్తికి చెందిన కొందరు భక్తులు ఇక్కడికి రావడం జరిగింది. ముందే పేషెంట్ అయిన భక్తుడు ఈనెల 9వ తారీకున మఠంలోనే స్పృహ తప్పి పడిపోగా,వెంటనే స్థానికంగా ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు తీసుకుపోవడం జరిగింది. అక్కడ సమయానికి స్టాఫ్ నర్స్ విధుల నుంచి ముందే వెళ్లిపోవడంతో సమయానికి ఎవరు లేకపోవడం వల్ల, బాధితులు పది నిమిషాలు ఆగి వారి కారులోనే మైదుకూరు వెళ్లడం జరిగింది.దీంతో మార్గమధ్యంలో బాధితుడు రామయ్య అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది. బాధితుల ఆరోపణ మేరకు బద్వేల్ డివిజనల్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ ఇక్కడ జరిగిన పరిస్థితులను జిల్లా వైద్యాధికారి కే.నాగరాజుకు తెలపడం జరిగింది. అదే కాకుండా జిల్లా వైద్యాధికారి కె.నాగరాజు కూడా ఇక్కడికి వచ్చి విచారించి,జిల్లా కలెక్టర్ కు నివేదించడం జరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కడప జిల్లా వైద్యారోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ రామ గిడ్డయ్య బుధవారం సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేయడం జరిగిందని డాక్టర్ సంపత్ కుమార్ తెలియజేశారు.

# దీనదయాళ్ ఉపాధ్యాయకి ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి నివాళి

**పామిడి- సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనుగొండ్ల రాజేష్ అధ్యక్షతన జరిగిన దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా సమర్పణ దివాస్ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొనగండ్ల రాజేష్, బిజెపి ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా యువమోర్చా అధ్య క్షులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు, వివిధ బాధ్య తలో ఉన్న ముఖ్య నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# దేశ సేవలో దీన దయాల్ ఉపాధ్యాయ పాత్ర అనితరమైనది

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** దేశ సేవలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పాత్ర అనితరమైనదని మండల బిజెపి నాయకులు అన్నారు.మండల కేంద్రంలోని బుసెట్టి ఎలక్ట్రానిక్ షాప్ వద్ద దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు బిజెపి అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్రబాబు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పాత్ర ముఖ్యమైనదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడమే ఆయన లక్ష్యం అన్నారు.



# విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

## - ఐఈడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పుల్లన్న

**శ్రీసత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం:** నిరుపేద పిల్లల విద్యాభివృద్ధి లక్ష్యంగా మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సమగ్ర శిక్ష ఐఈడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న పేర్కొన్నారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలికోనత పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలున్న పిల్లల విభాగం విద్యార్థులకు అబ్యాసం మరింత సులభతరం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక విద్య ద్రిష్టి యాప్‌లో వివరాలు నమోదు చేయడానికి సంబంధిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరయ్యారని కోఆర్డినేటర్ పుల్లన్న తెలిపారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహిస్థామని పుల్లన్న చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎస్ఏ స్పెషల్ ఎడ్యుకేటర్స్ 28 మంది హాజరయ్యారు. మిగతా రోజుల్లో ఐఆర్పిలు 68 మంది పాల్గొంటారు. వీరందరి ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు డేటాను తీసుకొని వాటిని పరిశీలించడానికి స్టేట్ లెవెల్ మానిటరింగ్ టీంగా జతిన్ చౌహాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమము జిల్లా ఐఈడి కో ఆర్డినేటర్ డాక్టర్ పుల్లన్న, ఐఈడిఎస్ఎస్ ఐఆర్పిలు పాల్గొని డేటా కలెక్షన్ చేశారు. ఇలా చేసిన డేటా మొత్తం విద్యార్థులతో ఫీల్డ్ లెవల్లో మానిటరింగ్ చేస్తామని ఐఈడి కో-ఆర్డినేటర్ పుల్లన్న తెలిపారు.



# ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి

- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పెండెన్సీ తగ్గించండి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- ఎస్పీ నెలవారీ నేర సమీక్ష




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, పోలీసులపై నమ్మకం ఏర్పడేలా నడుచు కోవాలని ఎస్పీ పి.జగదీష్ తన సిబ్బందికి సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో,రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి. ఆర్.పి.సి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బి డబ్ల్యు, ఎన్‌డిపి ఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. కేసుల ఛేదింపునకు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో జరుగునున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు బాగా వినియో గించుకునేలా కృషి చేయాలి. ఇప్పటి నుండే కసరత్తు చేయాలని సూచించారు.పోక్సో కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని... మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించ కుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని సీసీటీఎన్ ఎస్ లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ గారు ఆదేశించారు.రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలన్నారు.

ఎస్ సి, ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగ కుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని... మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్స హించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడి పందేలు, చట్టవ్యతిరేక/ అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని... తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పని సరిగా చేయాలన్నరు.ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వా సం పెరుగుతుందన్నారు. వృత్తి నైపు ణ్యాన్ని మెరుగు పరుచు కుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు. నింది తులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు.ఈ నేర సమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ , డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, మహబూబ్ బాషా, సూర్యనారాయణరెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## ‘మెడికవర్’ హాస్పిటల్లో క్యాన్సర్ వ్యాధికి
# అత్యాధునిక వైద్య చికిత్సలు

- డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా క్యాన్సర్‌కు ఉచిత వైద్యం
- ప్రముఖ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.రంగ రామన్
- డా. రంగ రామన్‌కు పూల మొక్క అందించిన డా.విజయ్ నాగేంద్ర




**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం :** క్యాన్సర్ వ్యాధికి నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో అత్యాధునిక వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.రంగ రామన్ అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు నగరంలోని హర్ష హాస్పిటల్స్‌లో క్యాన్సర్ వ్యాధుల చికిత్స కొరకు కన్సల్టేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలిసారి నగరానికి విచ్చేసిన డాక్టర్ రంగ రామన్‌కు హర్ష హాస్పిటల్స్ చైర్మన్, డాక్టర్ కే విజయ్ నాగేంద్ర పూల కుండి అందజేసి స్వాగతం పలికారు. వైద్య శిబిరానికి విచ్చేసిన వారిని డాక్టర్ పరీక్షించి వారికి తగు వైద్య సలహాలు, సూచనలు అందజేశారు.16 మంది క్యాన్సర్ బాధితులు డాక్టర్‌ను చికిత్స నిమిత్తం సంప్రదించారు. వారందరిని ఓపిగ్గా పరీక్షించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం డాక్టర్ రంగ రామన్ ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ప్రొద్దటూరు నగరంలోని హర్ష హాస్పి టల్‌లో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న వారు తనను సంప్రదించి నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను పొందవచ్చని చెప్పారు.రొమ్ములో గడ్డలు, నీరు, రక్తం కారడం,గొంతు కింద గడ్డలు, థైరాయిడ్ గడ్డలు ఉన్నవారికి చికిత్సలు అందిస్తామని తెలిపారు. అలాగే నోటిలో మానని పుండ్లు,కడుపులో గడ్డలు ఉన్నవారికి ఆధునిక చికిత్సలు అందజేస్తామన్నారు.మలంలో రక్తం పడడం, నల్లగా రావడం, అధిక ఋతుస్రావంతో బాధపడుతున్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే కొందరిలో మూత్రంలో రక్తం పడడం జరుగుతుందని తెలిపారు. శరీరంలో ఎక్కడైనా మానని పుండ్లు ఉన్నవారు, పచ్చ, తెల్ల కామెర్లతో బాధ పడుతున్న వారిని పరీక్షించి తగు వైద్యం అందజేస్తామని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం,ఈ.హెచ్.ఎస్ పథకం ద్వారా అన్ని రకాల క్యాన్సర్ జబ్బులకు మెడి కవర్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందజేస్తామని వివరించారు. అపాయింట్మెంట్ కొరకు 8008900157, 9640540475. అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో హర్ష హాస్పిటల్స్ పరిపాలన అధికారి కిరణ్ మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు

# అట్టహాసంగా మహా శివోత్సవం ఏర్పాట్లు

- ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా అరుణాచలేశ్వరుని కళ్యాణం
- భక్తుల కోసం అనుకున్నవాటికంటే అదనంగా మరో 5వేల శివలింగాలు
- భక్తుల నుంచి భారీగా స్పందన వస్తుంది.. ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్



**అనంతపురం కల్చరల్ - సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్య మంతి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం, అనంతపురం ప్రజల ఆయురారోగ్య అశ్వరాలతో క్షేమంగా ఉండాలని సంకల్పంతో నగరంలో మహాశివరాత్రి రోజున మహా శివోత్సవం కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఐఐసి డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు. అరుణాచలేశ్వరుని కళ్యాణం ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటిసారిగా జరుగుతోందన్నారు. అనంతపురంలో తొలిసారిగా జరుగుతున్న 10800 శివలింగాల అభిషేకంలో పాల్గొనాలని, అరుణాచలేశ్వరుని కళ్యాణం కనులారా తిలకించాలని భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పాస్ ల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. భక్తుల నుండి వస్తున్నా స్పందన చూసాక, ముందుగా అనుకున్న 10800 శివలింగాలకు అదనంగా మరో ఐదువేల శివలింగాలను తెప్పిస్తున్నట్లు లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. భక్తులు ఇంకా ఎక్కువ వచ్చినా కూడా, ప్రతి ఒక్కరు కనీసం ఒక గ్లాస్ పాలతో అయినా శివుడికి అభిషేకం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అభిషేకానికి కావలసిన పూజా సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. భక్తుల కోసం అల్పాహారం, త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. అరుణాచలేశ్వరుని కళ్యాణోత్సవ అనంతరం, అరుణాచల దేవస్థాన ఆచారం ప్రకారం ఏక హారతి, నక్షత్ర హారతి, నందిహారతి లాంటి అనేక హారతులతో పాటు మహా మంగళహారతి కార్యక్రమం ఉంటుందని ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు.



## అలరించిన ఆర్ఎస్ఐ
# జాఫర్ కామెంట్రీ....!

- క్రీడాకారుల నైపుణ్యాలను, ఆటల పరిణామాలను విశ్లేషిస్తూ అదరగొట్టిన వైనం



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో ఆర్.ఎస్.ఐ జాఫర్ తన అద్భుతమైన కామెంట్రీతో ఆకట్టుకున్నారు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ఆయన విశ్లేషణ పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారులను అలరించింది. ముఖ్యంగా జాఫర్ కామెంటేటర్‌గా క్రీడాకారుల నైపుణ్యాలను, మ్యాచ్ పరిణామాలను విశ్లేషిస్తూ ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగించారు. క్రీడలపై అపారమైన పరిజ్ఞానం, స్పష్టమైన భాషా పరిజ్ఞానంతో మెప్పించారు.

# పోలీసు డైరీని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపకల్పన చేసిన ‘పోలీసు డైరీ - 2026 డైరిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ డైరీలో పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి నిత్యం అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని పొందుపరచడం పై ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. ఈ డైరీ విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ ప్రశం సించారు. ఈ పోలీసు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, మహబూబ్ బాషా, సూర్యనారాయణరెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులూ సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# “జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం” విజయంతం చేద్దాం

- డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య



**అన్నమయ్య బ్యురో - సూర్య వాస్తవం:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య పిలుపునిచ్చారు. బుధవారం డీఎంహెచ్ఓ వారి కార్యాల యంలో ఈనెల 17వ తేదీన నిర్వహించబోవు “జాతీయ నులి పురుగుల నిర్ములన కార్యక్రమం” అమలుపై మాట్లాడుతూ జిల్లాలో సం. 1 నుండి 19 సం. వయస్సు లోపల గల లక్ష్యం పిల్లలు 396796 మంది ఉన్నారు. మొత్తం స్కూల్స్, కళాశాలలు, వసతి గృహాలు కలిపి 5036 ఉన్నాయి. వీరందరికీ ఈ నెల 17వ తేదీన అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మింగించడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఢీ వార్మింగ్ డేను ఈ నెల 17వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ జూనియర్ కళాశాలలో ఉన్న 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 17వ తేదీన మాత్రలు తీసుకోని వారి కొరకు ప్రత్యేకంగా ఈ నెల 24వ తేదీన మాప్ అప్ నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమం అమలు విజయవంతం కొరకు వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ, పురపాలక సంక్షేమ, పంచాయతీ రాజ్, స్వచ్ఛంద సేవా సంస్థలు, జువైనల్ శాఖలు కలసి పనిచేయడం జరుగుతుంది అన్నారు.ఇప్పటికే మాత్రలు అన్నీ పాఠశాలలకు, కళాశాలాలకు ఇవ్వడం జరిగింది అనీ, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, నులిపురుగులు లేని సమాజ స్థాపనకు ప్రతీ సంవత్సరంలో రెండు దఫాలు డీ వార్మింగ్ డే కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా పిల్లలు అందరికీ ఉచితంగానే అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. విద్యార్థులలో నులిపురుగులు నిర్మూలించి రక్తహీనత నివారణ చేయడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరగడంతో పాటు, మానసిక, శారీరక పెరుగుదల ఉంటుంది. ముఖ్యంగా కిశోర బాలికలకు ఐరెన్ అత్యంత అవసరమని అందుకే “నులిపురుగులు లేని సమాజ స్థాపనకు అందరం కలిసి పనిచేద్దాం” అని అన్నమయ్య జిల్లా డీఎంహెచ్ఓ కోరారు.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది మైరాముడు మృతి

**- సంతాపం తెలిపిన జడ్జి, న్యాయవాదులు**





**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** అనారోగ్యంతో పత్తికొండ ప్రముఖ సీనియర్ న్యాయవాది ఆవుల మైరాముడు (57) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధు బాబు అధ్యక్షతన కార్యాలయంలో న్యాయవాదులు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో న్యాయవాదులు రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ వాదు లు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలకు సీనియర్ న్యాయవాది మైరాముడు అండగా నిలిచేవారని వివరించారు. అందరితో కలిసి మెలిసి ఉండే సీనియర్ న్యాయవాది మైరాముడు మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం న్యాయవాదులు మైరాముడు స్వగృహానికి చేరుకొని మైరాముడు భౌతికాయాన్ని సందర్శించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జ్యోష్ణదేవి సీనియర్ న్యాయవాది మైరాముడు మృతి భౌతికాయని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటరాముడు, సత్యనారాయణ, నాగేష్, నాగభూషణం రెడ్డి, పంపాపతి, న్యాయవాదులు రమేష్, ప్రసాద్, మహేష్, నారాయణ స్వామి, కృష్ణయ్య, సురేంద్ర, రంగస్వామి, దామోదరాచారి, సురజ్ నబి, రవి, నరసరావు, జటంగి రాజు, నెట్టేకల్లు, మునయ్య, కబీర్, రాజశేఖర్, వెంకటే శ్వర్లు, వీరేష్, షాజిద, మధు, నాగరాజు, నాగభూషణం, రజాక్, సాంబ, వీరేష్, లక్ష్మన్న, గోవిందు పాల్గొన్నారు. మృతుడు మైరాముడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అలాగే జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్రతో పాటు స్నేహి తులు, బంధువులు సీనియర్ న్యాయవాది మైరాముడు భౌతికాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

## పులివెందులలోనే పరీక్ష రాసే అవకాశం

**- పాలిసెట్ విద్యార్థులకు శుభవార్త**

**- సింహాద్రిపురం పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వెల్లడి**

**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఒక ముఖ్యమైన సమాచారాన్ని తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యామండలి (విజయవాడ) ఆదేశాల మేరకు,ఈ ఏడాది నుంచి పాలిసెట్ (గూహాజజు) 2026 ప్రవేశ పరీక్షను పులివెందుల పట్టణంలోనే నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పులివెందుల నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు పాలిసెట్ పరీక్ష రాయాలంటే కడప, ప్రొద్దుటూరు,తాడిపత్రి లేదా అనంతపురం వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,ఈ ఏడాది నుంచి స్థానికంగానే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల సుమారు 2000 మంది విద్యార్థులకు రవాణా సౌకర్యం సులభతరం కానుంది. ఈ పరీక్షల నిర్వహణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. శివశంకర్ ని రాష్ట్ర సాంకేతిక విద్యామండలి కో-ఆర్డినేటర్‌గా నియమించింది. పరీక్ష నిర్వహణ కోసం పులివెందులలోని అహోబిలాపురం పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేంద్రాలుగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సింహాద్రిపురం,వేంపల్లి, తొండూరు,లింగాల,పార్ణపల్లి, వేరపునాయునిపల్లి మరియు ఆర్.ఎస్. కొండాపురం ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని గమనించి, పాలిసెట్ పరీక్షకు సిద్ధం కావాలని కళాశాల యాజమాన్యం కోరింది.

## నేడు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండలంలోని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ, విస్తృత ప్రచారం నిర్వహించబడిందని ఐద్వా మండల కార్యదర్శి రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేప థ్యంలో ఉపాధి హామీ పథకం రక్షణ కోసం 12వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, ఉపాధి కూలీలకు పని దినాలు తగ్గించడం, కూలి రేట్లు పెంచకపోవడం, చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తు న్న ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించడం జరిగింది.ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, పని దినాలు పెంచాలని, కూలి వేతనాలను వెంటనే పెంచాలని ఐద్వాగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జయలక్ష్మి, జయమ్మ, సావిత్రి, భాగ్య, రాములు, రమాదేవి, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం....

**- చురుకుగా విధులు నిర్వర్తించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయి**
**- డీఐజీ డాక్టర్ షెముషి**
**- పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు పని ఒత్తిడి నుంచి ఉపశమనం**
**- అనంతపురం ఎస్పీ పి. జగదీష్**




**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025 విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా ఐజిపి డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ హాజరై...విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డిఐజి డాక్టర్ షెముషి మాట్లాడుతూ.....జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పండుగ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగడం ముదావహం. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి రోజు చురుకుగా విధులు నిర్వర్తించేందుకు క్రీడలు ఎంతో దోహ దపడ తాయి. క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయం. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి క్రీడలు,వ్యాయామం ఒక భాగంగా ఉండాలని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఏదో ఒక వ్యాయామం గానీ, క్రీడను గానీ అలవాటుగా చేసు కోవా లని ఐజిపి సూచించారు. ప్రధానంగా ఆరోగ్యం దృష్టి పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ..... రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు మేరకు ప్రతీ సంవత్సరం జిల్లా పోలీసు సిబ్బంది, అధికారులకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ డ గేమ్స్ మీట్ నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ లో అన్ని టీంలు బాగా పాల్గొని ప్రతిభ కనపరచడం సంతోషించదగ్గ పరిణామం. జిల్లా పోలీసు క్రీడల్లో కనపరిచిన స్ఫూర్తిని మున్ముందు విధుల్లో కొనసాగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయి. నిత్యం విధుల్లో బిజీగా ఉన్న పోలీసు సిబ్బంది, అధికారులకు ఈ క్రీడలు పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ మీట్ జరిగిన మూడు రోజులు ఎలాంటి భేషజాలకు లోనుకాకుండా చిన్న పెద్ద స్థాయి మరచి క్రీడల్లో పాల్గొనడం స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించినట్లే అవుతుంది. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధత కనపరిచారు. దీనివల్ల...ఒక పని కోసం అందరూ కలిసి సమిష్టిగా శ్రమించే తత్వం అలవడుతుంది. దైనందిన పోలీసు విధుల్లో టీం వర్క్ ను కనపరిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు. సిబ్బంది మధ్య సమన్వయం పెరిగి విధుల్లో సత్ఫలితాలు సాధించవచ్చు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, దేహదారుఢ్యం కలిగి ఉండటం చాలా ముఖ్యం. పోలీస్ శాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణ మర్చిపోకుండా ఉండేలా ఈ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయి. జిల్లా పోలీసు శాఖలోని అన్ని విభాగాల సిబ్బంది స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తిని రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోని పోలీస్ క్రీడల్లో రాణించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నరు.అనంతరం...స్పోర్ట్స్, గేమ్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన జట్లకు మరియు డి.పి.ఓ సిబ్బంది, అవుట్ సోర్సింగ్, క్లాస్ ఫోర్ ఉద్యోగుల విభాగాల్లో పాల్గొని విజేతలు గా నిలిచిన వారికి ఐజిపి, ఎస్పీలు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.

**తొలి రెండ్రోజుల్లో జరిగిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ :**
కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, బాస్కెట్ బాల్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, టగ్ అఫ్ వార్ మొదలగు క్రీడలలో ప్రతిభ కనబరచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహించారు.

**ముగింపు రోజున జరిగిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ :**
**టగ్ ఆఫ్ వార్, 100 మీటర్ల పరుగు**
ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు మరియు పోలీసు సిబ్బందికి డిఐజి, ఎస్పీలు మెమెంటోలను అందజేసి అభినందించారు. ముగింపు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఐజిపి, ఎస్పీ గార్లతో పాటు తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఖూా గారు, ట్రనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు శ్రీనివాసరావు, రవిబాబు, శ్రీనివాస్, మహబూబ్ బాషా, నీలకింఠేశ్వరరెడ్డి ( ఏ.ఆర్ )సూర్యనారాయణరెడ్డి (డిటిసి), డిపిఓ ఏ.ఓ రవిరాంనాయక్ , పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, సి.ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, సరోజ, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఏ.ఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## చట్టం ఉన్నా మారని పరిస్థితి

**- కొనసాగుతున్న బాల్యవివాహాలు**

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి**



**కళ్యాణదుర్గం – సూర్య వాస్తవం :** మండల పరిధిలోని గోళ్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ, టెక్నాలజీ పెరుగుతున్న గ్రామీణ, పట్టణ పేద వర్గాల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. చట్టపరంగా నిషేధం ఉన్నప్పటికీ అవగాహన లోపం, పేదరికం, సామాజిక ఒత్తులు కారణంగా చిన్నారుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని ప్రోభిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ స్పష్టం చేస్తుంది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో గుప్తంగా పెళ్లిళ్లు జరగడం అధికారులను ఆందోళనకు గురు చేస్తుంది. అధికారుల ప్రకారం బాల్యవాలు విద్య విరమణకు, ఆరోగ్య సమ స్యలకు ప్రధాన కారణంగా మారుతున్నాయి. వైద్య నిపుణుల ప్రకారం టీనేజ్ గర్భధారణ వల్ల రక్తహీనత, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, ప్రసవం సమయంలో అనే ఆరోగ్య సమస్యలు, డిప్రెషన్, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు పెరుగుతాయి. చిన్నతనంలో తల్లితనం స్వీకరించడం వల్ల శారీరక మానసిక సమస్యలు అధికమవుతాయి. బాల్య వివాహాలు టీనేజ్ గర్భధారణ సమస్యలను అరికట్టాలంటే కుటుంబాలు పాఠశాలలు గ్రామ పెద్దలు స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. బాలికల విద్య ఆరోగ్యం స్వప్నాల పరిరక్షణకు సమాజం బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రిహాన, అంగన్వాడి కార్యకర్తలు మాధవి, వసంత, భారతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కూలీల హక్కుల కోసం కీలక మైలురాయి 1976 చట్ట సంస్కరణ



**కళ్యాణదుర్గం– సూర్య వాస్తవం :** భారతదేశంలో ఫిబ్రవరి 9, 1976 బంధిత అప్పు కూలీ వ్యవస్థను అధికారికంగా రద్దు చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, చట్టం గురించి, కార్మికుల హక్కుల గురించి సమాజం నుంచి బంధిత కూలీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెడ్స్ సంస్థ బంధిత కూలీ వ్యవస్థ (రద్దు) చట్టంపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధ వారం కళ్యాణదుర్గంలో తహశీల్దార్ భాస్కర్, లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సత్యనారాయణ రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు జయమ్మ, బాలరాజు కలసి బాండెడ్ లేబర్‌కు వ్యతిరేకంగా నిలబడతామని, జిల్లాను బాండెడ్-లేబర్ రహి తంగా మార్చడానికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు బాండెడ్ లేబర్ సంబంధించి పోస్టర్స్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చట్టపరమైన అవగాహన, సమాజ భాగస్వామ్యం అన్ని కార్మికులకు గౌరవం, స్వేచ్ఛ, న్యాయం ఉండేలా వాటాదారుల మధ్య సమన్వయ ప్రయత్నాల ప్రాముఖ్యతను తెలిపారు. బాల్య వివాహ విముక్తి రథ యాత్ర లో భాగంగా చాపిరి, కళ్యాణదుర్గం, గోళ్ళ, బోరంపల్లి, సీబాయి, హనీమీరెడ్డిపల్లి గ్రామాల్లో రథయాత్ర కార్యక్రమంలో చేప ట్టారు. బోరంపల్లి గ్రామంలో గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీలో బాల్య వివాహ విముక్తి భారత్ రథయాత్రలో భాగంగా అవగాహనా చేసి సంతకాలు సేకరణ చేశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )